18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 9 మార్చి 2025
పేజీలు : 12


## అధ్వాన్నంగా మారిన ప్రధాన రహదారి




బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 08): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని అల్మాస్గూడ శివాలయం శ్రీ శ్రీ హోమ్స్ నుండి విశాఖ నగర్ జయశంకర్ కాలనీ వరకు ఉన్న ప్రధాన రహదారి వాటర్ వర్క్స్ విభాగం వారు పైప్ లైన్ కోసం రోడ్డు తవ్వేసి దాదాపు రెండు సంవత్సరాలు దాటి రోడ్డు వేయకుండా వదిలేయటంతో రోడంత గుంతలమయం అయిందని వాహనదారులు అటు ఇటు వెళ్లే వివిధ కాలనీ వాసులు త్రివే ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు దాదాపు రెండు సంవత్సరాలు దాటుతున్న రోడ్డు వెయ్యకుండా వదిలి వేయడంతో రోడ్డు గుంతల మయంగా మారిందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ పి సరస్వతి వెంటనే స్పందించి ప్రధాన రహదారి రోడ్డును గుంతల లేకుండా చూసే బాధ్యత కమిషనర్ వహించాలని స్థానికులు కోరారు.

### మహిళా చైతన్యంతోనే
# సమాజాభివృద్ధి

▸▸ ఆడపడచులందరికీ అండగా ఉంటా : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ▸▸ ఘనంగా మహిళా దినోత్సవం





షాద్‌నగర్, మేజర్ న్యూస్ ( మార్చి 08) : సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అది మహిళా చైతన్యం తోనే సాధ్య మని, మహిళలు విద్య, వైద్యం, సాకేంతిక, రక్షణ, రాజకీయ రం గాల్లో సేవలు అందిస్తున్నారని,

మిగతా 2లో

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

▸▸ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి ▸▸ మహిళ సంఘాల బలోపేతం కోసం లక్ష్యానికి మించి మహిళలకు వడ్డీ లేని రుణాలు ▸▸ పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి





దోమ, మేజర్ న్యూస్ (మార్చి 08)ః దోమ మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి స్వగృహ క్యాంటీన్ ను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం,ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని పేర్కొన్నారు.

మిగతా 3లో

## ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

ఏఆర్ పోలీస్ సిబ్బందితో దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి






వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(మార్చి 08)ఃప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.శనివారం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి జిల్లా ఏఆర్ పోలీస్ సిబ్బందితో దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ సిబ్బంది తమ విధుల్లో, ముఖ్యంగా ఎస్కార్ట్ డ్యూటీ, గార్డ్ డ్యూటీ, జనరల్ డ్యూటీ, డ్రైవింగ్ డ్యూటీ, ఆఫీస్ వర్క్ తదితర సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డికి వివరించారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి సిబ్బంది సమస్యలను ప్రశాంతంగా ఆలకించి, వాటిపై సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...., పోలీస్ సిబ్బంది వ్యక్తీకరించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, తగిన అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. అలాగే, పోలీస్ డిపార్ట్మెంట్ అనేది క్రమశిక్షణకు మారుపేరు,ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిం చాలన్నారు. ముఖ్యమైన విధుల్లో సమయ పాలన పాటిం చడంతో పాటు, నీట్ టర్నౌట్ అను సరించాలని తెలిపారు. జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ మంచి గుర్తింపు పొందాలంటే, ప్రతి పోలీస్ అధికారి ఉత్తమంగా పనిచేయాలని సూచిం చారు. అందరూ బాధ్యతతో పనిచేసి, పోలీస్ డిపార్ట్మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.

మిగతా 3లో

# 'నివేదిక' పై దాగుడు మూతలు..!

▸▸ దూసకల్ భూ వ్యవహారంలో అంతా అయోమయం
▸▸ భూదానా..? పట్టానా..? తేల్చేందుకు నెలల గడువు
▸▸ రోజులు గడుస్తున్నా కొలిక్కి రాని ఎంక్వయిరీ రిపోర్టు
▸▸ విస్తు పుట్టిస్తున్న ఫరూఖ్‌నగర్ తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తీరు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 08):
భూములకు సంబంధించిన కాగితాలన్నీ తహశీల్దార్ కార్యాలయాల్లో రికార్డు సెక్షన్‌లో బద్రంగా ఉంటాయి.. ఎవరు ఎప్పుడు కావాలన్నా తమ భూముల పూర్వపు స్వభావం, పట్టాదారుల మార్పిడి, యాజమాన్య హక్కుల సంక్రమణ వంటి అంశాలను తెలుసుకునేందుకు తహ శీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే సమగ్ర సమాచారాన్ని (పహణి, ఓల్డ్, లేటెస్ట్ ఆర్‌వోఆర్, నోపిటీతో పాటు ఖాస్రా, చెస్సాలా, పైసల్‌పట్టి)తో పాటుగా ఏ విదంగా యాజమాన్య హక్కులు సంక్రమించాయో తెలిపే ఫైల్‌లను కార్యాలయ సిబ్బంది అందిస్తారు. అంటే రెవెన్యూకు సంబంధించిన ప్రతి విషయం ఆయా తహశీల్దార్ కార్యాలయాల్లో రికార్డులు అందుబాటులో ఉండటం సహజమేనని తెలుస్తుంది.

మిగతా 2లో

# మహిళా చైతన్యంతోనే సమాజాభివృద్ధి







**మొదటిపేజీ తరువాయి...** మానవ జీవితంలో వారి సేవలు అనిర్వచనీయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయం ఆవరణలో పలు రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వార్థం లేకుండా తమ కుటుంబం కోసమే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం కష్టపడతారన్నారు. మహిళలు పరుషులకు దీటుగా అన్నిరంగాల్లో రాణించాలని, రాజకీయాల్లో మహిళలు రాణిస్తుండటం సంతోషించదగిన విషయమన్నారు. నేటి సమాజంలో మహి ళలపై దాడులు పెరిగిపోయాయని అలాంటి సంఘటనల పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎక్కడ మహిళలను చిన్నచూపు చూస్తున్నారో అక్కడే మహిళలు ధైర్యంగా ముందుకు పోవాలన్నారు. ప్రతి మహిళకు అండగా నిలుస్తానని అన్నారు. అనంతరం కేశంపేట మండల మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవ ణ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఎప్పుడు ఆత్మస్తైర్యాన్ని కోల్పోవద్దని. ప్రతి విసయంలో ధైర్యంగా ముందుకు పోవాలని పిలుపు నిచ్చారు. అన్ని రంగాల్లో మహిళా ప్రగతి కనిపిస్తుందన్నారు. మహిళలు లేని సమాజం ఊమకు కూడా అందదని, ప్రతి మహిళా సమాజ శ్రేయస్సులో పాలు పంచుకోవాలని నందిగామ మాజీ ఎంపిపి ప్రియాంక శివశంకర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గంలోని పలు శాఖల్లో విధులు నిర్వహిస్తూ సేవలందిస్తున్న మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు...




మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 8): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎ వి ఓ పి ఎ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్రవంతి ఆద్వర్యంలో మణికొండలోని బిఆర్‌సి వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇమ్మడి జ్యూవెలర్స్ అధినేత ఇమ్మడి రమేష్ పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 10 సంవత్సరాలు అనుభవం నుండి వివిధ రంగాలలో పనిచేస్తున్నటువంటి మహిళలకు సన్మానం చేశారు. అలాగే పేద మహిళకు కుట్టు మిషన్ బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ సమాజంలో అత్తమామలను సేవ చేస్తున్న మహిళలను సన్మానించి, మహిళల అందరికి చీరలను పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ వి ఓ పి ఎ రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంక ర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శిల్ప, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# 'నివేదిక' పై దాగుడు మూతలు..!




| S N | Scan N | Prog Pamp | Pampini Da | Mandal | Village | Donor Name | Allotte Name | Father Nar | Sy.N | Extent (Ac-C | Yes or N | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 18 | 35447 | Pampini | 29.07.1964 | Farooqnagar | Dooskal | Radha Laxmi Bhai | | | 5,220, 188/1, 188/2 | 15.17 | Yes | |
| 31 | 35490 | Pampini | 17.03.1964 | Farooqnagar | Dooskal | Ram Reddy | Idiga Ramaiah & (2) others | | 189 | 11.36 | Yes | |
| 32 | 35491 | Pampini | 17.03.1964 | Farooqnagar | Dooskal | Chenna Reddy | Battu Yellaiah Harijan | | 131 | 0.19 | Yes | |

కార్యాలయంలో అందుబాటులో ఉన్న భూధాన్ పంపిణీ స్కానింగ్ రికార్డు

**మొదటిపేజీ తరువాయి...** ఇదిలా ఉండగా ఓ భూమి స్వభావానికి సంబంధించి ఆ భూమి పట్టా భూమేనా లేక భూదాన్ భూమా అనేది తేల్చి నివేదిక ఇవ్వాల్సిన రెవెన్యూ సిబ్బంది కాలయాపన చేస్తూ దాటవే స్తున్నారు. తమ కార్యాలయంలో అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి నివేదిక ఇవ్వడానికి నెలల తరబడి అధికారులకు సమర్పించకుండా నివేదికపై దాగుడు మూతల దోరణి ప్రదర్శిస్తున్నారు. ఇలా ప్రతిరోజు రెవెన్యూ సిబ్బంది నుండి ఓ స్త్రీ రేపు రా అనే చందంగా సమాదానం వస్తుండటంతో ఆ భూమి వ్యవహారంలో లోగుట్టు ఏమై ఉంటుందనేది చర్చనీయాంశమవుతుంది.

ఫరూఖ్‌నగర్ మండలంలోని దూసకల్ గ్రామ శివారులో గల సర్వే నెంబరు 189 నందు 11 ఎకరాల 36 గుంటల భూమి వ్యవహారంలో సూర్య దిన పత్రిక 'దూసకల్ లో భూ మాయ' శీర్షికన ప్రదానంగా కథనం ప్రచురించింది. గత నెల పదవ తే దీన ప్రచురితమైన కథనానికి సంబందించి రెవెన్యూ డివిజనల్ అధికారిని స్పందించి ఫరూఖ్‌నగర్ తహశీల్దార్‌ను అది భూదాన్ భూమా కాదా అనే విషయాన్ని సమగ్ర నివేదిక ద్వారా అందించాలని సూచించింది. ఆర్‌డివో ఆదేశాల మేరకు తహశీల్దార్ తమ కార్యాలయంలో విదులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఆ బాద్యతను అప్పజెప్పారు. రెవెన్యూ సిబ్బంది అదేరోజు దూసకల్ గ్రామంలోని సర్వే నెంబరు 189 భూమి వద్దకు చేరుకుని విచారణ నిర్వహించారు. ఇదంతా బాగానే ఉన్నా సదరు భూముల విషయంలో పూర్తి నివేదికను తహశీల్దార్‌తో పాటుగా ఉన్నతాధికారులకు అందించకుండా జాప్యం చేస్తుండటంతో సిబ్బంది తీరుపై విమర్శలు వెల్లడవుతున్నాయి. భూములకు సంబందించిన అన్ని రికార్డులు తమ కార్యాలయంలో అందుబాటులో ఉన్నా నివేదికను ఇచ్చేందుకు సిబ్బంది ఎందుకు వెనకడుగు వేస్తున్నారు.. అసలు లోగుట్టు ఏమిటి అనే ప్రశ్నలు వెల్లడవుతున్నాయి.

ఇవిగో సదరు భూమి రికార్డులు....



| Sro Name [Sro Code] | Survey No. | Sub Sy No. | Plot No. | Extent (Unit) | Volume No. / Page No. | Reason | Letter/Memo/Order/Notification No. / Letter/Memo/Order/Notification Date | Remarks | Authority |
|---|---|---|---|---|---|---|---|---|---|
| FAROOQNAGAR [1415] | 189 | - | - | 7.28 (G) | - / - | Govt Land | MR OF AROOQNAGAR / 20-02-2007 | - | |



ఐజిఆర్‌ఎస్‌లో నిషేదిత జాబాతాలో చూపిస్తున్న భూమి

దూసకల్ గ్రామంలోని సర్వే నెంబరు 189 లో రాంరెడ్డికి చెందిన 11 ఎకరాల 36 గుంటల భూమి ఉన్నట్లు కార్యాలయం ద్వారా మేజర్‌న్యూస్ సేకరించిన సమాచారం. ఆచార్య వినోభాబావే పిలుపుమేరకు భూదాన్ ఉద్యమంలో భూస్వామి రాంరెడ్డి భూదాన్ బోర్డుకు సదరు భూమిని అప్పగించారు. భూమి లేని పేదలకు భూధాన్ బోర్డు 1964 వ సంవత్సరం మార్చి 17న సదరు భూమిని పంపిణీ చేసింది. అప్పటి నుండి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించిన పేదలు వారి వార సులు కాలక్రమేనా భూములను అమ్ముకున్నారు. 189 సర్వేనెంబరుకు సంబం దించి రిజిస్టేషన్ సైట్ ఐజిఆంˆఎస్‌లో నిషేదిత భూములుగా ఉన్నప్పటికి రియల్టర్‌ల మాయా జాలంతో ఆ భూములను రిజిస్టర్ చేశారు. రెవెన్యూ, ప్రభుత్వ కార్యాలయాల్లో రికా ర్డులను డిజిటలైజేషన్ చేసే క్రమంలో దూసకల్ గ్రామంలోని సర్వే నెంబరు 189 లోని భూమికి సంబందించిన రికార్డులను డిజిటలైజేషన్ చేశారు. రాంరెడ్డి అనే భూస్వామి ద్వారా పొందిన భూదాన్‌బోర్డు సదరు భూమిని ఈడిగ రామయ్యతో పాటు మరో ఇద్దరు పేదలకు అసైన్ చేసినట్లు సీరియల్ నెంబర్ 31, స్కానింగ్ నెంబరు 35490, పంపిణీ తేదీ, భూమి డోనర్ వంటి అంశాలను అందులో పొందుపరిచారు. ఇదిలా ఉండగా భూదాన్ బోర్డు ద్వారా స్థానిక రెవెన్యూ కార్యాలయాలకు భూదాన్ భూములకు సంబందించిన సమాచారాన్ని పలుమార్లు పంపడం జరిగింది. తహశీల్దార్ కార్యాలయంలో దూసకల్ గ్రామ భూధాన్ భూములకు సంబందించిన పూర్తి సమాచారం ఉన్నా రెవెన్యూ సిబ్బంది ఉన్నతాదికారులకు నివేదిక ఇవ్వడానికి దాగుడు మూతలు ఎందుకు ప్రదర్శిస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది.

## అయ్యప్పనామస్మరణతో మార్మోగిన దేవాలయం –కన్నుల పండువగా అయ్యప్ప పడిపూజ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 8): చేవెళ్ల మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రతి శనివారం నిర్వహించే అయ్యప్పపూజ కన్నుల పండువగా జరిదింది. విషు దర్శనం కోసం అయ్యప్ప మాల ధరించిన స్వాములు పడిపూజను నిర్వహించారు. గణపతి, సుబ్రమణ్యం, మాలిక పురోత్తమ్మ, మంజుమాత, నాగరాజు, అయ్యప్పస్వాములకు అభిషేకం నిర్వహించారు. అనంతరం పడి పూజ కార్యక్రమాన్ని చేపట్టి పడిని ముట్టించారు. అయ్యప్ప భక్తులు అలపించిన అయ్యప్ప నామ సంకీర్తనలతో దేవాలయం మార్మోగింది. సమస్త భక్తజనకోటిని కరుణించాలని అయ్యప్పను వేడుకున్నారు. అనంతరం ఆలయ పూజారి కిరణ్ పంతులు మాట్లాడుతూ..అయ్యప్ప మాల ధరించడం మూలంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండటంతోపాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు దైవచింతన అలవార్చుకోవాలని సూచించారు. అనంతరం దేవాలయంలో చేపట్టిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మాల ధరించిన అయ్యప్పస్వాములు మానికాంత్‌రెడ్డి, సుమంగల్‌రెడ్డి, ఉదయ్‌కిరణ్‌రెడ్డి, మహేందర్‌రెడిడ, బుచ్చిరెడ్డి, తిరుపతిరెడ్డి, దయాకర్‌రెడ్డి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు దామోదర్ యాదవ్, కె. తిరుపతిరెడ్డి, సుబుద్దిగౌడ్, మద్దెల నర్సింహులు(చింటు), ఎం. దామోదర్, బాలయ్య, పాండు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై పనిచేస్తాం

- సెంట్రల్ కమిటీ ప్రధానకార్యదర్శి జంగయ్య ముదిరాజ్
- రంగారెడ్డి జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 08): ముదిరాజ్ ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలపె ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఘం పని చేస్తుందని సెంట్రల్ కమిటీ ప్రధానకార్యదర్శి బూసరమోని జంగయ్య ముదిరాజ్ తెలిపారు. శనివారం తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఉపాధ్యక్షడు వాయిల్ల ధన్‌రాజ్, కీర్తి వెంకటేష్, కోశాధికారి రాజమోని మహేష్, సభ్యులు కాల్వ విష్ణువర్దన్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కందుకూరు గ్రామానికి చెందిన ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్‌ను రంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు నియమించారు. ఈసందర్భంగా జంగయ్య మాట్లాడుతూ...సంఘంను బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ ఉద్యోగులందరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ ప్రధానకార్యదర్శి ఎడ్ల రాములు, ఉపాధ్యక్షులు బూసరమోని శంకర్, సంఘనమోని భాస్కర్, డాక్టర్.బాలకృష్ణ,నీరటి నర్సింహ,జాయింట్ సెక్రటరీలు పిల్లి రవిందర్, పిట్టల రాజేశ్వర్,గూడెం సుదర్శన్ రాజమోని చరణ్, కోశాధికారి సప్పిడి మహేష్,మంగ మహేష్, అంకర్ల మహదేవ్,అశోక్ కుమార్,జంగయ్య, వెంకటేష్, డాక్టర్ ఎడ్ల కల్లేష్, వివిధ మండలాల ఉద్యోగులు గడ్డి నర్సింహ, సాయిబాబ, ఎడ్ల నర్సింహ, సత్యనారాయణ, తేరేటి సుధాకర్, ప్రశాంత్, కొరివి బాలకృష్ణ, గిరీష్ కుమార్, పి.మనోహర్, రాజు,శివకుమార్, కాకి శంకర్, లింగం, రామచంద్రం, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలి

- కుల్కచర్లలో పిఆర్టీయు ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు
- వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు






కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 08): కుల్కచర్ల మండల కేంద్రంలో రైతు వేదిక సమావేశ మందిరంలో శనివారం పిఆర్టీయు మహిళా నాయకురాలు అనురాధ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, కుల్కచర్ల, దోమ మాజీ ఎంపిపిలు సత్య హరిశ్చంద్ర, అనసూయ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మహిళలు ఉన్నత చదువులు చదివి, అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కస్తూరి భాగాంధీ విద్యాలయం, ఆశ్రమ పాఠశాల, అంగన్వాడీ మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఓంకారేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో

కుల్కచర్ల మండల కేంద్రంలోని శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.

# మహిళా సాధికారతకు తోడ్పాటునిద్దాం



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (మార్చి 08): మహిళలు తమ లక్ష్యాలను సాధించడానికి, వారి హక్కుల కోసం పోరాడటానికి సమాజంలో నాయకత్వ పాత్రలను చేపట్టడానికి ప్రేరణ, ప్రోత్సాహాన్ని అందించేందుకు మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారని తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొనింటి సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధునిక మహిళలు ఇకపై పురుషులపై ఆధారపడే అవసరం లేకుండా ముందుకు సాగుతున్నారని, ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ పురుషులతో సమానంగా ప్రతిదీ చేయగలుగుతున్నారని అన్నారు. శక్తి అసాధారణమైనదని ఆమె ఎక్కడ పని చేసినా కూడా ఆ ప్రదేశం భోగ భాగ్యాలతో వర్ధిల్లుతుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సర్కారు మహిళలకు ఎన్నో ఉచిత పథకాలను ప్రవేశపెడుతూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వడ్డీలేని రుణాలు కూడా అందిస్తుందన్నారు. శక్తిని తక్కువ అంచనా వేయకుండా వారికి సహాయం చేయాలని కోరారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచంలో ఉన్న మహిళలకు కుటుంబ సభ్యుల నుంచి సమాజం నుంచి మద్దతుగా నిలవాలని ఆకాంక్షిస్తున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

**మొదటిపేజీ తరువాయి...** ఇక ముందు ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనని సంప్రదించాలని, పోలీస్ సిబ్బంది సమస్యల కొరకు ప్రత్యేకంగా జిల్లా పోలీస్ కార్యలయం లో "ఫిర్యాదుల పెట్టె"ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధార్భంగా పోలీస్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న మహిళలకు మరియు జిల్లాలోని మహిళలందరికి జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, ఏఆర్ హెచ్‌సీలు, ఏఆర్ పీసీలు, ఏఆర్ డబ్ల్యూపిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్కీం వర్కర్ల హక్కుల కోసం పోరాటం

## మహిళలకు రక్షణ – కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి









మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 08): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీఐటీయూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కార్మికుల హక్కుల కోసం బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రామిక మహిళా కమిటీ కన్వీనర్ ఎస్.వి. రమ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జె చంద్రశేఖర్ పాల్గొని, మహిళా కార్మికుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటాన్ని వివరించారు.

స్కీం వర్కర్ల హక్కుల కోసం డిమాండ్లు:

★ స్కీం వర్కర్లను అధికారిక కార్మికులుగా గుర్తించాలి.

★ వారిపై జరుగుతున్న అధికారుల వేధింపులను అరికట్టాలి.

★ కనీస వేతనం రూ. 26,000 గా నిర్ణయించాలి.

★ మహిళా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి.

★ మహిళా ఉపాధి హామీ పథకాన్ని రోజుకు రూ.600 వేతనంతో 200 రోజులకు విస్తరించాలి.

★ మహిళలపై జరుగుతున్న హింసను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి.

సీఐటీయూ జిల్లా కార్యదర్శి జె. చంద్రశేఖర్ మాట్లాడుతూ, స్కీం వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. అంగన్వాడి టీచర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు తమకు రావాల్సిన బిల్లులు, వేతనాలు ఆలస్యంగా పొందుతున్నారని, ఇది వారికి తీవ్ర ఆర్థిక భారం కలిగిస్తోందని అన్నారు. సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ సమావేశంలో అంగన్వాడి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు జి. సునీత, బి. శోభారాణి, ఐద్వ జిల్లా కార్యదర్శి ఎం. వినోద, ధరణి, ఎడిటర్ రోజా రాణి, సీఐటీయూ నాయకులు ఎన్. శ్రీనివాస్, కే. ఉన్నికృష్ణన్, మధ్యాహ్న భోజనం నాయకురాలు ప్రేమలత, అంగన్వాడి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు వందన తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**మొదటిపేజీ తరువాయి...** ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం తీసుకుంటున్న చర్యల వల్ల పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని అన్నారు. ఇందిరా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించామన్నారు. మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వంలో మహిళలందరూ సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే వారికి 10లక్షల ఇన్సూరెన్స్ లోన్ బీమా అందిస్తున్నామన్నారు. మహిళా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తమ ప్రభుత్వాన్ని, తమను మహిళలందరూ దీవించాలని ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్ శాంత కుమార్, ఏఎంసీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బద్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు శివ కుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాములు నాయక్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ చక్రధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాసుపల్లి అనంతయ్య, కాకుండా మాజీ సర్పంచ్ లు చాపల వెంకటయ్య, చాపల లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు రాములు గౌడ్, మొగులయ్య గౌడ్, శంకర్ నాయక్, ప్రేమ్ సింగ్, చాపల శ్రీనివాస్, మజ్జిగ వెంకటయ్య, కొత్తపేట ఆనంద్, కారుకొండ చంద్రకాంత్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం





నవాబ్‌పేట్, మేజర్ న్యూస్ (మార్చి 08): మండలం ఎల్లకొండ గ్రామంలో శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం హర హర మహాదేవ.. శంభోశంకర.. ఓం నమ:శివాయ అంటూ శివనామస్మరణతో మారుమోగింది. శ్రీ పార్వతీ పరమేశ్వరుల దేవాలయం పై ఆలయ ధర్మకర్త మండలి పట్లోళ్ల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛారణం, భక్తజనం జయజయ ధ్వానాల నడుమ శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. భక్తులు వందల సంఖ్యలో పాల్గొని కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అంగరంగ వైభవంగా కొనసాగిన శివపార్వతులను పట్టు వస్త్రాలలో అలంకరించారు. ఆలయం ఉన్న ప్రదేశంలో చలువ పందిళ్ళు వేశారు. కళ్యాణ మండపం ఈ పూలతో అలంకరించారు. శివపార్వతులకళ్యాణం చూస్తున్నంతసేపు భక్తులు తన్మయత్వంతో పులకరించారు. వివాహానంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయా పార్టీల నాయకులు తదితరులు ముక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లకొండ దేవాలయ ప్రధాన అర్చకులు నాగేశ్వరయ్య స్వామి, బస్వారాజ్ స్వామి, చంద్రశేఖర్ స్వామి విశ్వేశ్వర్ స్వామి, పూర్ణచ్చందర్ స్వామి, నందం స్వామి, సంతోష్ స్వామి, మహేష్ స్వామి, నాగరాజు స్వామి, గంగాధర్ స్వామి, జగదీశ్ స్వామి, శ్రీశైలం స్వామి, ప్రదీప్ కుమార్ స్వామి, చంద్రమౌళి స్వామి, గ్రామస్తులు, భక్తులు, చుట్టుపక్కల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోపాలస్వామి కళ్యాణ మహోత్సవము

## ★భక్తులకు అన్నదానం చేసిన బికుమాండ్ల ధనలక్ష్మి శ్యాంసుందర్ గుప్తా





తలకొండపల్లి, మేజర్‌న్యూస్(మార్చి 08): మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామపంచాయతీ కలికిదోన క్షేత్రంపై కొలువైన గోపాలస్వామి కళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదిము అనంతరం వారం రోజులపాటు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుంటారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామివారికి కల్యాణోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పచ్చని పందిరిలో ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి స్వామివారి ఉత్సాహ విగ్రహాలను పట్టు వస్త్రాలు ధరించి కల్యాణ మండపనికి తీసుకువచ్చారు. వివిధ గ్రామాల నుండి మహిళలు భక్తులు తలంబ్రాలతో పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణంలో బికుమాండ్ల ధనలక్ష్మి శ్యామ్ సుందర్ గుప్తా, సిద్ధార్థ సిరి, సందీప్ సాయి తేజ దంపతులు కూర్చున్నారు. మేల తాళాలు వేదమంత్రాలతో అర్చకులు కళ్యాణోత్సవాన్ని ఘనంగా జరిపించారు. ఈ కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ నాలపురం శ్రీనివాస్ రెడ్డిలు హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు పట్టాభిరామ శర్మ, కృష్ణమూర్తి శర్మ, వారిని ఆలయ మర్యాదలతో సత్కరించారు. కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ఆవరణలో భక్తులు పెద్ద సంఖ్యలో కూర్చుని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం బికుమండ్ల ధనలక్ష్మి శ్యాంసుందర్ గుప్తా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పట్టాభిరామ శర్మ, పట్టాభి కృష్ణమూర్తి శర్మ, బికుమండ్ల ధనలక్ష్మి శ్యాంసుందర్ గుప్తా, సిద్ధార్థ సిరి, అందిప్ సాయి తేజ, శ్రీనివాసమూర్తి, శ్రీకాంత్ శర్మ, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, భాస్కర్ రెడ్డి, పాండురంగారెడ్డి, శేఖర్ రెడ్డి, బాల కుమార్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# మహిళలు మహారాణులు

## ★బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాతా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 08):మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్పేట్ హెర్బల్ లైఫ్ సెంటర్లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొని, ఆమె మాట్లాడారు... మహిళలు మహారాణులు అన్ని రంగాలలో అన్ని విధాల ముందుకు సాగాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బడంగ్పేట్ ప్రజలకు యావత్ భారతదేశ తెలంగాణ ప్రజలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెర్బల్ లైఫ్ సెంటర్ మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

## –జీటీఏ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మార్చి 8)ః మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరోజు బ్రహ్మచారి, జిల్లా అధ్యక్షులు నరసింహ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు మహిళా ఉపాధ్యాయులను శాలువతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మాట్లాడుతూ.... మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది పురుషులతో సమానంగా రాణించాలన్నారు. ఆడపిల్లలు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చెప్పారు. ఆడపిల్లలకు చదువు ధైర్యాన్ని నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుధాకర్‌గౌడ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఎం. సుగుణ, పద్మశ్రీ, శైలజ తదితరులు ఉన్నారు.

# పురుషులతో సమానంగా మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

## – నందిగామ మండల సదర్ ఉత్సవకమిటీ అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్



నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 08): అందివచ్చిన అవకాశాలను సద్వినీయోగం చేసుకొని మహిళలంతా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని నందిగామ మండల సదర్ ఉత్సవకమిటీ అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. పాలక ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు స్వశక్తితో ఎదిగి విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాల్లో పరిణితి సాధించి తమ కుటుంబాలతో పాటు గ్రామాలను చక్కదిద్దుకోవాలని ఆయన కోరారు. నందిగామ మండల కేంద్రంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్‌యాదవ్ హాజరై మహిళలతో కలిసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సమానత్వం మన ఇండ్ల నుండే ప్రారంభం కావాలన్నారు. పురుషులు చదువుకుంటే ఆ ఇల్లు మాత్రమే బాగుపడుతుందని అదే మహిళలు చదువుకుంటే ఇంటితోపాటు సమాజం బాగుపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో యువసత్త లక్ష్మణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, వివిధ శాఖల సిబ్బంది, మహిళా గ్రూపుల సభ్యురాండ్లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై బలమైన ఉద్యమాలు

## టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 08): జర్నలిస్టుల సమస్యల సాదనకై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆద్వర్యంలో రాష్టంలో బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలో రెండవ విడత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం అనే అంశం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిపోయిందన్నారు. గత పదేళ్లుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జర్నిలిస్టులకు అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చి ఏడాది గడచినా జర్నలిస్టుల గురించి ఆలోచించడం లేదన్నారు. జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, పెన్షన్, రాత్రిపూట మహిళా జర్నలిస్టులకు, రవాణా సౌఐకర్యం, రక్షణకై ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన జర్నలిస్టులకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం పట్టించుకోని పక్షంలో టిడబ్ల్యూజేఎఫ్ ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ, షాద్‌నగర్ డివిజన కార్యదర్శి నరేష్, జిల్లా కమిటీ సభ్యులు ఆలుగొండ శ్రీను, దుర్గని లక్ష్మణ్, లక్ష్మన్, భరత్, మధుసుధన్, రాజు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ భవానీ కాలనీలో కబ్జాకు గురైన పార్కు స్థలాన్ని కాపాడాలి

## – మంత్రి పొంగులేటిని కోరిన కాలనీవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 08): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని భవానీ కాలనీలో కబ్జాకు గురవుతున్న పార్కు స్థలాన్ని కాపాడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డ్ని కాలనీవాసులు కోరారు. ఈ మేరకు మంత్రిని వారు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తమ కాలనీలో పార్కులు, వాటర్‌ట్యాంకు, కమ్యూనిటీహాల్ కోసం వెంచర్ వేసినట్లు తెలిపారు. కాగా ఇటీవల ఓ వ్యక్తి పార్కు స్థలాన్ని డాక్యుమెంట్ సృష్టించి అమ్మేశారన్నారు. దీంతో తమ కాలనీకి పార్కు స్థలం లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్పందించిన రెవెన్యూ మంత్రి సంబంధిత అధికారులకు లేఖ రాస్తూ వివరణ కోరారు. అంతేకాకుండా బాధ్యులపై చర్యలు తీసుకొని కాలనీవాసులకు న్యాయం చేకూరేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ మేరకు కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

★ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి

★ ఆరుట్లలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 09) : మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆరుట్ల గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా కార్మికులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విష్ణువర్దన్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో పురోగతి సాధించి ముందుండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకే అధిక ప్రాధాన్యత ఇచ్చి వాళ్ల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తుందని అన్నారు. రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళా సాధికారతకు తొలి బీజం పడిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి సంతకం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించే ఫైలుపై చేసి మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నటువంటి నిబద్ధతను నిరూపించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ సభ్యులు సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగళ్ల యాదయ్య, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, నాయకులు గుడిమల్ల చంద్రయ్య, నూకం బాలరాజ్, వస్పరి కుమార్, పాండాల శ్రీనివాస్, బత్తుల రవీందర్, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

▶▶ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట

▶▶ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ నాయకురాలు శోభరాణీ

▶▶ పెద్దేముల్‌లో ఘనంగా మహిళ దినోత్సవం







పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 08):మహిళలు అన్ని రంగాల్లో ముందుడాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ నాయకురాలు శోభరాణీ అన్నారు. శనివారం మండలంలోని పెద్దేముల్, గాజీపూర్, మంబాపూర్, ఇందూరు, కందనెల్లితో పాటు పలు గ్రామాలల్లో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్‌లో జిల్లా మహిళ అధ్యక్షురాలు శోభరాణీ, బీసీ మహిళ నాయకురాలు మధులత , ఎస్సీ మహిళ అధ్యక్షురాలు సుమిత్ర రాథోడ్ , కోటపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బుజ్జమ్మ సమక్ష్యంలో కేక్ కట్ చేశారు. గాజీపూర్ గ్రామంలో యల్‌యన్‌ఆర్ యువజన సంఘం చైర్మన్ లోంక నర్సిములు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పశుగాణాభివృద్ధి సంస్థ చైర్మన్ గాజీపూర్ నారాయణరెడ్డి, పెద్దేముల్ మండల మాజీ కో- అక్షన్ సభ్యుడు నషీర్ సమక్ష్యంలో అంగన్‌వాడీ టీచర్స్ జహంగీర్ భేగం , బేబి తో పాటు పలువురు మహిళలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీఠ వేయడం జరుగుతుందన్నారు. మహిళలు సమాజసేవల్లో ముందుండాలన్నారు. తల్లిగా ... బిడ్డను కంటికి రెప్పలా కాపాడుతుందని , మమతానురాగాలకు చిరునామగా నిలుస్తుంది తల్లి అని గుర్తు చేశారు. ఇంటికి ధీపం ఇల్లాలుగా కుటుంబానికి వెలుగులు పంచుతుందన్నారు. ఒకప్పుడు గృహిణులుగానే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో లాల్‌రెడ్డి, రాము, ఆంజితో పాటు వైద్య సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు ,అంగన్‌వాడీ టీచర్‌లు, ఆశ వర్కర్‌లు , మహిళలు పాల్గోన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం




వికారాబాద్,మేజర్‌న్యూస్(మార్చి 08)ః అంతర్జాతీయ శ్రామిక శ్రామిక మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ధర్మ సమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళలు ఓటు హక్కు వినియోగించుకొని పార్లమెంట్, అసెంబ్లీ లో అధికార వాటా సాధించుకున్నప్పుడే సమానత్వం సాధ్యం అవుతుందని ధర్మ సమాజ్ పార్టీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్, కో కన్వీనర్లు వెంకటేష్, మల్లికార్జున్,నాయకులు అశోక్, వెంకటేష్ మౌర్య, చైతన్య,మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు అలివేలు, మహిళలు పాల్గొన్నారు.

## సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలి

### సీపీఎస్ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.క్రాంతికుమార్



కొడంగల్, మార్చి 8 (మేజర్‌న్యూస్): సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ సీపీఎస్ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. శనివారం కొడంగల్ పట్టణ శివారులోని గురుకుల పాఠశాలలో సీపీఎస్‌పై అవగాహనతో కరపత్రాలను విడుదల చేశారు. పాత పెన్షన్ సాధించే వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యమించాలన్నారు. పాత పెన్షన్ విధానం అమలు కోసం పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. కొన్ని రాష్ట్రాల్లో సీపీఎస్‌ను రద్దు చేశారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా సీపీఎస్ రద్దుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నగేశ్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# తాండూరులో బాలికలకు ఉచిత ఎంసెట్ శిక్షణ తరగతులు

★ ఈ నెల 23నుండి ప్రారంభం ★ ప్రవేశగడువు ఈ నెల 22

★ సేవా భారతి.. హిందూ దార్మిక పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహణ



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 08)ః తాండూరు పట్టణంలో బాలికలకు ఉచిత ఎంసెట్ శిక్షణ తరగతులు నిర్వహించడానికి సేవా భారతి.. హిందూ దార్మిక పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించడానికి శ్రీకారం చుట్టారు ఈ మేరకు మహిళ దినోత్సవం ను పురస్కరించుకొని తాండూరు లో శనివారం నాడు ఉచిత ఎంసెట్ శిక్షణ కు సంబంధించి న పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు ఈ ఉచిత శిక్ష న ప్రవేశం గడువు మా ర్చి 22వరకు పెట్టి తరగతులను 23నుండి ప్రారంభం చేయనున్నారు ఈ శిక్ష న తరగతులు టౌన్ లోని బాస్యం జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేశారు ఈ శిక్ష న తరగతులు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయి అని శిక్షణ కార్యక్రమం ను నిర్వహించనున్న పరిషత్ కన్వీనర్ గా జుల బస్వారాజ్ పేర్కొన్నారు ఎంసెట్ లో నైపుణ్యం కలిగిన వారితో శిక్షణ ఇప్పించేందుకు అన్నీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు ప్రతి ఒక్కరూ ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు ఈ కార్యక్రమం లో సేవా భారతి ప్రతినిధులు సీనియర్ జర్నలిస్ట్ వేణు గోపాల్ రెడ్డి, రమేష్, నరేందర్, పటేల్ విజయ్, రామకృష్ణ, రాము, తదితరులు ఉన్నారు.

## ఇంట్లో సుఖప్రసవం చేసిన కీసర 108 సిబ్బంది - తల్లీ బిడ్డ క్షేమం



కీసర,మేజర్‌న్యూస్ః కీసర మండల పరిధిలోని బోగారం గ్రామ డబుల్ బెడ్రూం కాలనీలో పని చేయడానికి వచ్చిన బీహార్‌కు చెందిన నజిమ కాతునా (24) పురిటి నొప్పులతో బాధపడుతున్న సమయంలో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన కీసర 108 సిబ్బంది పైలట్ రాంబాబు, ఈ.ఎం.టీ చిత్రం రవి సంఘటన స్థలానికి చేరుకుని ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. నొప్పుల తీవ్రత ఎక్కువగా ఉండటంతో అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించే అవకాశం లేకపోవడంతో ఇంట్లోనే సురక్షితంగా నార్మల్ డెలివరీ నిర్వహించారు. ఈ ప్రక్రియను ఈ.ఆర్.సీ.పీ డాక్టర్ సూచనల మేరకు పూర్తి చేసి తల్లీబిడ్డలిద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. అనంతరం వారిని కీసర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శిశువుకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందజేశారు. 108 సిబ్బంది చేసిన సేవకు నజిమ కాతునా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించారు

### మహిళా కానిస్టేబుల్‌కు ఘన సన్మానం



పూడూర్ మేజర్ న్యూస్ (మార్చి 08)ః సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం అని ఏఎస్ఐ సత్తయ్య పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చన్గోముల్ (మన్నెగూడ) పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కానిస్టేబుల్ స్వప్నను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు కొడుకు- కూతురు ఇద్దరు ఒకటేనని పెంపకంలో తారతమ్యాలు చూపకూడదని తల్లిదండ్రులకు సూచించారు. మహిళలు తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని ఆకాంక్షించారు సమాజంలో మహిళలు మరింత ముందుకు సాగేలా ప్రోత్సహించడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య, డిసిసి జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్, సుభాష్, సద్దాం, అశోక్, వీరేష్, రవి, రమేష్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(మార్చి, 08): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని అవుశాపూర్‌లో గల సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ దక్కన్ గ్రామీణ బ్యాంక్ ఘట్ కేసర్ బ్రాంచ్ మేనేజర్ ఉదయశ్రీ మాట్లాడుతూ మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి చేతుల మీదుగా కేక్‌కట్ చేసి, మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరక్టర్స్ డా.కిషోర్‌కుమార్, విజయ్‌చంద్ర, లక్ష్మీనారాయణ, వరప్రసాద్, శ్రవ ణ్‌కుమార్, పిన్సిపల్ సుశీలసింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.




ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(మార్చి, 08): ఘట్‌కేసర్‌లోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో జనచైతన్య సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను సేవా సమితి వ్యవస్థాపకులు, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి.. మాజీ మేయర్ పారిజాత

## ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళ, ప్రజా ప్రభుత్వం... కాంగ్రెస్ పార్టీ



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 08): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని బడంగ్పేట్ మాజీ మేయర్ పారిజాత అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 31వ డివిజన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించారన్నారు.ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఫ్రీ ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చామని పదిమందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని, ఇందిరా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము గౌడ్, గిరి ముదిరాజ్, అమృత నాయుడు, పద్మశ్రీ, సుగుణ, సునీత గౌడ్, కవిత, పద్మవతి, మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ జిల్లా గవర్నర్‌గా డాక్టర్.మహేంద్రకుమార్‌రెడ్డి





కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 08): కందుకూరుకు చెందిన ప్రముఖ వైద్యులు భూలక్ష్మీ మెమోరియల్ ఆసుపత్రి నిర్వహకులు డాక్టర్ మహేందర్‌కుమార్‌రెడ్డి 320 ఏ లయన్స్ జిల్లా గవర్నర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నగరంలోని క్లాసిక్ గార్డెన్‌లో జరిగిన 9వ వార్షికోత్సవంలో ఎన్నికల్లో గవర్నర్‌గా ఎన్నుకున్నట్లు శనివారం మహేంద్రకుమార్‌రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి.బాబురావు, మాజీ ఎంటర్నేషనల్ డైరెక్టర్ లయన్స్ ఆర్.సునిల్ కుమార్, మల్టిపుల్ చైనర్మన్ రాజిరెడ్డి, జిల్లా గవర్నర్ డి.కోటేశ్వరరావు, మాజీ గవర్నర్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ గవర్నర్ గంగాపురం చెన్నాకిషన్‌రెడ్డి మాట్లాడుతూ... 2007-08 సంవత్సరంలో కందుకూరులో లయన్స్ క్లబ్‌ను స్థాపించి వ్యవస్థాపక అధ్యక్షులుగా నియమితులైన మహేంద్రకుమార్‌రెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతూ... క్లబ్ ద్వారా సమాజంలో అనేక రకాల సేవా కార్యక్రమాలైన ఆరోగ్య శిభిరాలు, కంటి వైద్యశిభిరాలు నిర్వహిస్తూ క్లబ్ గవర్నర్‌గా ఎదగడం గర్వంగా ఉందన్నారు. ఆయన శ్ర మ, పట్టుదల అంకితభావానికి నిబద్ధతకు నిదర్శనమని చెన్నకిషన్‌రెడ్డి కొనియాడారు.

★మరింత బాధ్యత పెరిగింది: మహేంద్రకుమార్‌రెడ్డి హైద్రాబాద్, ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, కర్ణాటక ప్రాంతంలోని కళ్యాణ కర్ణాటకగా పిలువబడే 90 క్లబ్‌లు కలసి జిల్లా 320 ఏ గవర్నర్‌గా ఎన్నుకున్నందుకు మరింత బాధ్యత పెరిగిందని మహేంద్రకుమార్ రెడ్డి అన్నారు. ఒక సంవత్సరం సేవాకార్యాక్రమాలు నిర్వహిస్తామని, పెద్దల సహకారం సభ్యుల ప్రోతాహంతో తన కర్తవ్యాన్ని నిర్వహిస్తాని ఆయన తెలిపారు. ఈసందర్భంగా కందుకూరు క్లబ్ సభ్యుల ప్రోత్సాహం మరువలేనిదని, వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కార్యదర్శి తాళ్ల అంజయ్య,క్లబ్ అధ్యక్షుడు సురసాని విఠల్‌రెడ్డి, కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి, కోశాధికారి కె.వెంక టేశ్వర్లు గుప్తా, మాజీ అధ్యక్షులు వెంకట్‌రంగారెడ్డి, రామ్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, చెన్నకిషన్‌రెడ్డి, జి.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు భక్తిభావాలు కలిగివుండాలి

★అన్మాస్‌పల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా సత్యనారాయణ రథోత్సవం

★ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ ఎల్.ఎస్.రెడ్డిలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 08): దైవచింతన, భక్తిభావాలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని, ప్రతి ఒక్కరు భక్తిభావాలు అలవర్చుకోవాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డిలు కోరారు. కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి హనుమాన్ దేవాలయంలో శనివారం అశోక బిల్డర్స్ చైర్మన్ కార్పోలు విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సత్యనారాయణ రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జైపాల్‌యాదవ్, దశరథ్ నాయక్, లక్ష్మినర్సింహ్మారెడ్డితోపాటు స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అశోక బిల్డర్స్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్య నాయక్, స్థానిక నాయకులు హన్మ నాయక్, రాఘవేందర్, శంకర్, సక్రు, మోహన్, శ్రీను, రమేష్ ,కృష్ణయ్య, రాజుగౌడ్, శ్రీరాములు, రామకృష్ణ, జగన్, పవన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను అధికారులు పరిష్కరించాలి...



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 8): సమస్యలను అధికారులు పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటుచేసిన గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని బాప్టిస్ట్ చర్చ్, వీకర్స్ సెక్షన్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ, పోచమ్మగుడి పరిసర ప్రాంతాలలో ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక నాయకులు భాను చందర్, శ్రీనాథ్, మోహన్‌కృష్ణలు పాల్గొని కాలనీలలోని నీరు, డ్రైనేజి, విద్యుత్ తదితర అంశాలపై సమస్యలను తెలిపారు. ఈసందర్భంగా సీతారాం దూళిపాళ మాట్లాడుతూ పలువురు సంబంధిత అధికారులకు సమస్యలను విన్నవించి పరిష్కారానికి కృషి చేయాలని చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంబగళ్ల ధన్‌రాజ్, ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్, సినియర్ నాయకులు సంఘం శ్రీకాంత్, ఉపేందర్‌నాథ్‌రెడ్డి, మాల్యాద్రి నాయుడు, రాజేంద్రప్రసాద్, యాలల కిరణ్, సుమనలిని, రమణమూర్తి, కందాడ ప్రవీణ్, బొడ్డు శ్రీధర్, దుర్గేష్, హరి, బిందు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 08): అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని కందుకూరు బాలుర సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏర్పాటు సమావేశంలో ప్రిన్సిపల్ ఎస్.దానం, సాంఘీక సంక్షేమ గురుకుల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు, ఉపాధ్యాయులు కలిసి మహిళా ఉపాధ్యాయుల సన్మానించిన అనంతరం సైదులు మాట్లాడుతూ...ఎక్కడ స్త్రీలు దేవతగా భావించి పూజింపబడుతారో అక్కడ సర్వసంపదలు ఉంటాయని పేర్కొన్నారు. ఒక్కప్పుడు వంటింటికి పరిమితమైన స్త్రీలు నేడు ఉన్నత చదువులు చదివి అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అదిరోహిస్తూ సమాజంలో గొప్ప పేరుప్రతిష్టలు పొందుతున్నారని అన్నారు. స్త్రీల విజయం వెనుక ఎంతో మంది మేదావులు, సంఘసంస్కర్తల కృషి ఉందని పేర్కొన్నారు. ఆడపిల్లలను చిన్నతనంలో పెండ్లి చేయకుండా మగపిల్లతో సమానంగా చదివించి ప్రోత్సహించాలని సైదులు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్, రమేష్,సతీస్, శ్రీను,రంగారావు, ముధు,చిరంజీవి,మహిళా ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ప్రజలు బీఆర్ఎస్ పాలననే కోరుకుంటున్నారు

## - పార్టీ యువ నాయకులు కార్తీక్ రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 08): ప్రజలు బీఆర్ఎస్‌పార్టీ పాలనను తిరిగి కోరుకుంటున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం పార్టీ యువ నాయకులు కార్తీక్ రెడ్డి అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని 18 వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కార్తీక్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారన్నారు. దీంతో తిరిగి బీఆర్ఎస్ పార్టీ పాలన వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారు బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శ్రమించాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారికి గాజుల చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, శ్రవణ్, రాంబాబు, నాగరాజ్, సుభాని, బాలాజీ, నరేష్, మహేష్ గౌడ్, రామ్ కుమార్, రాజులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ కార్పోరేషన్ పార్టీ అధ్యక్షులు ఆర్.నాగరాజ్, బీఆర్ఎస్ నాయకులు గంగని రవికుమార్, మహేష్, శాంత కుమార్, రాజకుమార్, శాంతిభాయి, హాజీ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తరలిస్తున్న టిప్పర్‌ల పట్టివేత




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 08) : రాత్రి వేళల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న టిప్పర్ వాహనాలను కేశంపేట పోలీసులు స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేశారు. కేశంపేట సిఐ నరహరి తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి సమయంలో పోలీసులు గస్తీ కాస్తుండగా మండల పరిధిలోని మంగళిగూడెం గ్రామం వద్ద మట్టి లోడ్‌తో ఉన్న టిప్పర్‌లు వెల్లడాన్ని గుర్తించారు. వెంటనే టిప్పర్ వాహనాలను ఆపి మట్టి తరలింపుపై ఆరా తీయాలని ప్రయత్నించగా ఇద్దరు డ్రైవర్లు పరారయ్యారు. అందుబాటులో ఉన్న మరో టిప్పర్ డ్రైవర్‌ను విచారించగా ఫరూఖ్‌నగర్ మండలం బుచ్చిగూడ గ్రామ శివారు నుండి మట్టిని లోడ్ చేసుకుని మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామానికి అనుమతులు లేకుండా తరలిస్తున్నట్లు వాహన డ్రైవర్లు తెలిపారు. పోలీసులు పట్టుకున్న టిప్పర్ వాహనాలను స్టేషన్‌కు తరలించి మట్టి లోడ్‌తో వెలుతున్న రెండు టిప్పర్‌లతో పాటు మరో ఖాళీ టిప్పర్ వాహనంపై, సంబందించిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# అలియాబాద్‌లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

★ హాజరైన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి






శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 08)ః అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శామీర్ పేట మండలం అలియాబాద్ గ్రామంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీకర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ వేడుకకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు కట్టుబడి ఉంది. ప్రతి మహిళ ఆర్థికంగా ముందుకు వెళ్లేలా ప్రణాళికలు రూపొందిస్తోంది అని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి స్ఫూర్తిగా లక్షలాది మంది మహిళలు కోటీశ్వరులు కావాలనే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళా గ్రామసభ నిర్వహించి, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, డ్వాక్రా మహిళల చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహిళా నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ అజయ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్, ఉపాధ్యక్షుడు గడ్డం కార్తీక్ రెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు కోమలత, తూముకుంట మున్సిపల్ అధ్యక్షురాలు నాగమణి, మండల ఉపాధ్యక్షురాలు సుజాత రెడ్డి, అలియాబాద్ గ్రామ అధ్యక్షురాలు రేవతి, ఇతర యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కొడంగల్, మార్చి 8 (మేజర్ న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం కొడంగల్ మండలంలోని హుసేన్‌పూర్ గ్రామ పంచాయతీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కె.కొండన్న మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులను కల్పించిందన్నారు. మహిళలు పురుషులతో పోటీ పడి అన్నీ రంగాల్లో రాణించాలన్నారు. ప్రతీ మహిళ తమ పిల్లల పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరించి మెరుగైన సమాజం కోసం కృషి చేయాలని తెలిపారు.

# త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఆందోళన



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 08)ః గత కొన్ని రోజులుగా త్రాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న పట్టించుకునేవారు కరువయ్యారని గిరిజన తండావాసులు వాపోయారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని దాస్య నాయక్ తండాలో తాగునీటి సౌకర్యం కల్పించాలని శనివారం తండావాసులు ఖాళీ బిందెలతో ఆందోళన చేశారు. వేసవికాలం సమీపించడంతో త్రాగునీటి సమస్య తీర్చాలని పంచాయతీ కార్యదర్శి కి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని తండావాసులు వాపోయారు. గత కొన్ని రోజులుగా తండాలో ఒక బోరు ద్వారా త్రాగునీటి సమస్యలు తీర్చుకునే వాళ్ళమని చెప్పారు. కాగా కొన్ని రోజులుగా బోరు మోటర్ పనిచేయకపోవడంతో పంచాయతీ కార్యదర్శి కి ఎన్ని సార్లు చెప్పినప్పటికీ పట్టించుకోకపోవడంతో నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనియెడల ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# మందిపాల్ గ్రామంలో మహిళా దినోత్సవ వేడుకలు




చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 08)ః చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలోని మహిళలందరూ కబడ్డీ ఆటలు, బతుకమ్మ పాటలు పాడుతూ గ్రామంలోని మహిళలందరూ కలిసి గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూపను శాలువాతో సన్మానించి మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూప మాట్లాడుతూ మహిళలను కూడా విద్యలో,ఆర్థికంగా,రాజకీయంగానే కాకుండా అన్నింటిలలో సమానత్వాన్ని పాటిస్తూ మహిళలు కూడా అన్నింటిలో ముందుండే విధంగా చూడాలని అంటూ గ్రామ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్లు, మహిళా సంఘాల సభ్యులు,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విహార యాత్రలో విద్యార్థులు




బొంరాస్‌పేట్, మార్చి 8 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలోని ఎన్కెపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం విజ్ఞాన విహార యాత్రకు బయలుదేరి వెళ్లారు. హైదరాబాద్‌లోని బిర్లా మందిర్, సాలర్‌జంగ్ మ్యూజియం, సచివాలయం, హుసేన్ సాగర్‌లోని బుద్ధ విగ్రహం, ట్యాంక్ బండ్, శిల్పారామం, శంషాబాద్ విమానాశ్రయం, రాష్ట్రపతి భవన్ తదితర ప్రదేశాలను విద్యార్థులు సందర్శించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, పరమేశ్వరి, ఉపాధ్యాయులు మహేశ్‌కుమార్, శివనీల, సంతోష, అంజిలప్ప పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 08)ః తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ పేర్కొన్నారు. శనివారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆసుపత్రి లో మహిళలను సన్మానించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చందాలన్నారు. మహిళలు ప్రతి పనిలోనూ నైపుణ్యం కలిగి ఉంటారని అన్నారు. అభివృద్ధి చెందాలంటే మహిళలతో సాధ్యమవుతుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిజ్జు కృష్ణ, పరమారెడ్డి ,జైపాల్, వెంకట్, రవి, ఆనందం, శ్రీకాంత్, ప్రకాష్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## మండల అధ్యక్షులు అశోక్ కుమార్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 08)ః చౌడాపూర్ మండల కేంద్రంలో శనివారం రోజు చౌడాపూర్ కాంగ్రెస్ మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నూతన సిసి రోడ్డు పనులను మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నూతన వరి వాడితో అడుగులు వేస్తుందని,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామాల అభివృద్ధికి అన్ని రంగాలలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య, ఉమాపతి రెడ్డి, సలీం, రాములు, చిన్నయ్య,క ృష్ణయ్య, అంజి, గోపాల్, మల్కయ్య, సత్యం, సంపత్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మహిళా సాధికారత

## మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి




శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 08)ః అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శామీర్ పేట మండలం అలియాబాద్ గ్రామంలో మహిళా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే నిజమైన మహిళా సాధికారతను సాధించగలదు అని అభిప్రాయపడ్డారు. అలానే, తెలంగాణ తల్లి స్ఫూర్తిగా లక్షలాది మంది మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. మహిళలను ఘనంగా సన్మానించిన ఈ కార్యక్రమంలో బండి రామ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, గ్రామ మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎల్‌ఆర్‌ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కొడంగల్, మార్చి 8 (మేజర్ న్యూస్): ప్రభుత్వ ఆదేశాల మేరకు 2020 సంవత్సరంలో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025లోపు క్రమబద్ధీకరించుకునేందుకు ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ వర్తిస్తుందని మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భూముల క్రమబద్ధీకరణ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు 25 శాతం రాయితీతో డబ్బులు చెల్లిస్తే సదరు ప్లాట్లను పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మార్చి 31 వరకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని మున్సిపల్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకొని 25 శాతం రాయితీ పొందాలని తెలిపారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పరిగి ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి





దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 08)ః దోమ మండలంలో డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పర్యటించారు. దోమ మండల పరిధి లోని పలు గ్రామాలు,తాండలలో అభివృద్ధి పనులకు స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు.రాకొండ గ్రామంలోయం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులు 5లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు.బ్రాహ్మణపల్లి పెద్ద తండాలో యం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులు 6లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు.బ్రాహ్మణపల్లి గ్రామంలో యం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులు 9లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు.గంజిపల్లి గ్రామంలో యం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులు 6లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు.గుట్లచెల్క తండాలో యం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులు 4లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు.దిర్సంపల్లి తండాలో యం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులు 4లక్షల వ్యయంతో సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కొండాయిపల్లి గ్రామంలో యం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులు 5లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డునుసి ఆర్ ఆర్ నిధులు 5లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు.బట్లచందారం గ్రామంలో యం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులు 3లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.మల్లేపల్లి గ్రామంలో యం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులు 4లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు మరియుసి ఆర్ ఆర్ నిధులు 4లక్షల వ్యయంతో సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.దాదాపూర్ గ్రామంలో యం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులు 9లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. దాదాపూర్ గ్రామంలోసి ఆర్ ఆర్ నిధులు 10 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించారు.కొత్తపల్లి గ్రామంలో యం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులు 4లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గుండాల్ గ్రామంలో యంజిఎన్ఆర్ ఇజిఎస్ నిధులు 10 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. సి ఆర్ ఆర్ నిధులు 4లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, చైర్మన్ పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ శాంత కుమార్, ఏఎంసి డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, అంతి రెడ్డి, శివ కుమార్ రెడ్డి,రాజేష్,జిల్లా ఉపాధ్యక్షులు రాములు నాయక్, నరసింహ చారి, రాములు గౌడ్,మొగులయ్య గౌడ్,శంకర్ నాయక్,రాఘవేందర్,రెడ్డి, బోయరవి, ప్రేమ్, చాపల లక్ష్మయ్య, చాపల వెంకటయ్య, వెంకట్రాంరెడ్డి, కే చంద్రయ్య, మజ్జిగ వెంకటయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

★ఆర్ వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగతుర్తి రవి



మేడిపల్లి,మేజర్ న్యూస్ (మార్చి 08)ఃఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిరాకిల్ హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఫిర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆర్ వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగతుర్తి రవి తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..... మహిళలకు ,పిల్లలకు ఉచిత వైద్య సేవలు అందించడానికి అనుభవజ్ఞులైన వైద్యులు, ఆరోగ్య నిపుణులు ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సూచనలు,సలహాలు అందిస్తారని తెలిపారు.మహిళల, పిల్లల ఆరోగ్య పరిరక్షణ, ఉచిత వైద్య శిబిరం ద్వారా పీర్జాదిగూడ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు ఆర్ వి ఫౌండేషన్ ద్వారా అందిస్తామని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి కుప్పకు నిప్పు...

★ సుమారు రూ.లక్ష 50 వేల పైగా నష్టం ★ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వినతి





పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 08): గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి కుప్పకు నిప్పటించడంతో సుమారు రూ.లక్ష 50వేలకు పైగా రైతు నష్టపోయిన సంఘటన శనివారం సాయంత్రం పెద్దేముల్ మండ లంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ గ్రామానికి చెందిన రైతు పిల్లి నర్సప్ప వేసవి కాలంలో పశువుల కోసమని సుమారు పది బండ్ల వరి గడ్డిని ఖరీదు చేసి ఇంటి పక్క దొడ్డిలో భద్రపరిచాడు. శనివారం సాయంత్రం 5గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి కుప్పకు నిప్పడించడంతో గడ్డి కుప్పతో పాటు వ్యవసాయ పని ముట్లు, రెండు పశువులకు కొద్ది పాటి గాయాలయ్యాయని , దీంతో సుమారు రూ.లక్ష.50వేలకు పైగ నష్టం వాటిల్లిందని రైతు పిల్లి నర్సప్ప వాపోయాడు. ఈ విషయాన్ని తెలసుకున్న గ్రామ రైతులు వెంటనే తాండూరు పట్టణంలో ఉన్న అగ్నిమాపక కేంద్రంకు సమాచారం అందచేశారు. పని ముట్టు, గడ్డి కాలి పోయిన తరువాత రావడంతో ఆస్తి నష్టం పెద్ద ఎత్తున జరిగిందని, ప్రభుత్వం పేద రైతును ఆదుకోవాలని రైతు నర్సప్ప ప్రభుత్వానికి కోరుతున్నాడు.

# అక్రమ ఇసుక రవాణకు పాల్పడితే కఠినచర్యలు తప్పవు

▶▶ మాడ్గుల మండలంలో అక్రమ ఇసుకరవాణాకు చెక్ పెడుతున్న నూతన సి.ఐ వేణుగోపాల్‌రావు ▶▶ ఇటీవలే మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేయగా శనివారం అక్రమంగా మట్టి తరలిస్తున్న 4 ట్రాక్టర్లు, అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్న 2 ట్రాక్టర్లు సీజ్ ▶▶ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేవారిపై పోలీసుశాఖ ఉక్కుపాదం : సి.ఐ వేణుగోపాల్‌రావు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 08): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేవారిని పోలీసుశాఖ ఉపేక్షించబోదని మాడ్గుల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి. వేణుగోపాల్‌రావు తెలిపారు. మాడ్గుల మండలంలో అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం, మట్టి తరలింపును నిలువరించేందుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. మాడ్గుల పోలీస్ సర్కిల్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కొద్దిరోజుల్లోనే అక్రమంగా తరలిస్తున్న 5 ఇసుక ట్రాక్టర్లతో పాటు మట్టి తరలింపుకు 4 ట్రాక్టర్లను సీజ్ చేసి ఆయా ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులపై కేసులు నమోదుచేసి సి.ఐ వేణుగోపాల్‌రావు అక్రమార్కులకు వణుకుపుట్టిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి శివారులో కెఎల్ఐ డి-82 ఉపకాలువ మట్టిని అక్రమంగా తరలిస్తూ పర్యావరణానికి హాని కలిగిస్తున్న 4 ట్రాక్టర్లను సీజ్ చేసి వాటి డ్రైవర్లు, యజమానులపై కేసులు నమోదు చేసినట్లు సి.ఐ తెలిపారు. సీజ్ చేసిన నాలుగు ట్రాక్టర్లలో (1) టిఎస్ 06 యుఎ 3275, (2)ఏపి24టిబి 4850, (3)టిఎస్ 07 యుకె 0863, (4) టిఎస్ 19 టిఏ 0151 నంబర్‌గల ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తెలిపారు. మొదటి ట్రాక్టర్ డ్రైవర్ దోనాదుల నర్సింహ్మా, యజమాని బోదాసు రాములు కాగా రెండో ట్రాక్టర్ డ్రైవర్ కం యజమాని రామావత్ రవి, మూడో ట్రాక్టర్ డ్రైవర్ కం యజమాని కాస లింగం, నాలుగో ట్రాక్టర్ కం యజమాని రమావత్ రవిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వివరించారు. అదేవిధంగా మండల పరిధిలోని కూభ్యతాండ గ్రామపంచాయతి మన్యతాండ సమీపంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు నర్సంపల్లి వాగునుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండ ఇసుక రవాణాకు పాల్పడుతున్న రెండు ట్రాక్టర్లను గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఆయన వెల్లడించారు. అనుమతి లేకుండ ఇసుక తరలిస్తున్న టిఎస్ 07 యుకె 5254 నంబర్ కలిగిన ట్రాక్టర్‌తో పాటు టిఎస్ 07యుకె 1875 నంబర్ గల ట్రాక్టర్‌ను సీజ్ చేసి మొదటి ట్రాక్టర్ డ్రైవర్ కం యజమాని అయిన నేనావత్ రమేష్‌తో పాటు రెండె ట్రాక్టర్ డ్రైవర్ కం యజమాని కొప్పుల శ్రీనులపై కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వేణుగోపాల్‌రావు వివరించారు. మండలంలో ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం, మట్టి తరలింపుకు పాల్పడితే పోలీసుశాఖ ఉపేక్షించబోదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మహిళలు ఏ రంగంలోనూ తక్కువ కాదు



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 8)ః మహిళలు ఏ రంగంలోని తక్కువ కాదు అని రూపారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానికు బిఆర్ఎస్ యువ నాయకులు కార్తిక్‌రెడ్డి, సీతారాం దూళిపాళ పాల్గొన్నారు. అనంతరం మహిళలు అందరూ ఉత్సాహంతో ఆటలు, పాటలతో అలరించి కేక్ కట్ చేసి ఒకరిని ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గుడి మల్కాపూర్‌లో మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మెన్ తలారి మల్లేష్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 08): మహిళలను అన్ని రంగాల్లో ఎదిగేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుడి మల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తలారి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తలారి మల్లేష్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు కుటుంబ సంరక్షణతో పాటు ఉద్యోగాలను చేసుకుంటూ రెండు చేతులతో సమానంగా బ్యాలెన్స్ చేస్తారని తెలిపారు. మహిళలకు పెద్దపీఠ వేశారని, 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ కావలి చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, డైరెక్టర్లు కురువ పాండు, రఘుపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గణేష్ రెడ్డి, సిబ్బంది మహేష్, జాంగిర్, కుమార్‌గౌడ్, మహేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి : గైనకాలజిస్ట్ డాక్టర్ సౌజన్య






పరిగి,మేజర్ న్యూస్ (మార్చి 08)ః మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని గైనకాలజిస్ట్ డాక్టర్ సౌజన్య అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని పరిగి బస్టాండ్ లో ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మహిళలు ఎవరికి ఎక్కువ కాకుండా తక్కువ కాకుండా మహిళలు మహారాణులుగా రాణించాలని సూచించారు. మహిళలు ఎవరికి వారుగా పనిచేస్తూ కష్టపడుతూ ఉంటారని పేర్కొన్నారు. మహిళలేని ఇల్లు లేదని మహిళ అంటేనే ఒక దేవతగా భావిస్తారని తెలిపారు. పోటీ ప్రపంచంలో నేటి సమాజంలో పురుషులతో సమానంగా అంతకంటే ఎక్కువగానే మహిళలు పోటీ పడుతున్నారని తెలిపారు. వైద్యరంగంలో ఉంటూ నేను కూడా డాక్టర్ గా పనిచేస్తున్నాను అంటే చాలా సంతోషంగా ఉందని , అందులోనూ గైనకాలజిస్ట్ గా ఎన్నో ప్రసవాలు చేస్తూ సేవలందించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి రంగంలో మహిళలు పురుషులు ఇద్దరు ఉంటారని కానీ ఎవరికీ తక్కువ కాకుండా ఎక్కువ కాకుండా చులకన భావం లేకుండా పని చేసుకోవాలని ఆమె సూచించారు. నేడు అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధి చెందేందుకు అడుగులు వేస్తున్నారని ఆ విధంగా అందరం కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, మహిళా సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో స్త్రీల పాత్ర చాలా కీలకం – మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి







ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 08) : నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు. అలాగే నేటి సమాజంలో స్త్రీల పాత్ర చాలా కీలకంగా ఉందని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలియజేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ డ్వాక్రా భవనంలో శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా డ్వాక్రా మహిళలతో కలసి కేక్ కట్ చేయించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలకు స్వీట్లను పంపిణీ చేసి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి మహిళను గౌరవించినపుడే ఈ సమాజం సన్మార్గంలో నడుస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికరతపై లింగ బేదం లేకుండా సమానత్వంతో అమ్మాయిని కూడ అబ్బాయితో సమానతంగా పెంచి చదివించాలని ఉన్నత స్థానంలో నిలుపాలన్నారు. మహిళలు బాగా చదువుకుని విద్యావంతులై ఆర్థికంగా రాణించాలన్నారు. మగవారు చదువుకుంటే ఒక్కరే అని అడవారు చదువుకుంటే ఇంటిల్లిపాది చదువు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నల్లివెల్లి లక్ష్మి, మహిళా సంఘాల అధ్యక్షురాలు రహిమ భేగం, ఆర్‌పిలు వనజ, పద్మ, శ్రీలత, సింగిరెడ్డి నర్సమ్మ, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విధ్యార్థులు అన్నిరంగాల్లో ఆకాశమే హద్దుగా ఎదగాలి

- కీసర శ్రద్ధ, స్పూర్తి కళాశాల్లో వైభవంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- ముఖ్య అతిధులుగా హజరైన మండల మాజీ ఎంపిపి రామారం సుజాత, కీసర మాజీ సర్పంచ్ నాయకపు మదూరివెంకటేశ్



కీసర,మేజర్‌న్యూస్ః విధ్యార్థినీలు అన్నిరంగాల్లో ఆకాశమే హద్దుగా ఎదగాలని కీసర మాజీ ఎంపిపి రామారం సుజాత, కీసర మాజీ సర్పంచ్ నాయకపు మదూరివెంకటేశ్‌లు ఆకాంక్షించారు. శనివారం కీసరలోని శ్రద్ధ ఇంటర్, స్పూర్తి డిగ్రీ కళాశాల్లో చైర్మన్ ఎండి మధార్ అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని వేడుకలను కళాశాల్లో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా కీసర మాజీ ఎంపిపి రామారం సుజాత, కీసర మాజీ సర్పంచ్ నాయకపు మదూరివెంకటేశ్‌లు విచ్చేసి విధ్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.. విద్యతోనే మహిళా సాధికారిత సాధ్యమని, ఉన్నత భవిష్యత్తు కోసం నిరంతరంగా సాధన చేసి అత్యుత్తమ ప్రగతిని సాధించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణించగలమని అతివలు రుజువు చేస్తున్నారని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాలపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. విధ్యార్థి దశల్లో ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకొని విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. వేడుకల్లో భాగంగా కళాశాల ప్రాంగణంలో కళాశాల విధ్యార్థులు, ఉపాధ్యాయ బృందం గ్రీన్ చాలెంజ్‌ను స్వీకరీస్తూ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కీసర ఎస్‌బిఐ సబ్ సెంటర్ నిర్వాహకురాలు కల్పన, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బొంపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం






దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 08)ః దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామం లో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషి వల్ల ఎన్ ఎస్సి సబ్ ప్లాన్ నిధుల ద్వారా మంజూరు అయినా సీసీ రోడ్డు నిర్మాణ పనులను మండల పిఏసి యస్ చైర్మెన్ యాదవ రెడ్డి, దోమ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మీన ప్రారంభించారు. ఈ సందర్బంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలు అంతిరెడ్డి,నర్సింహా రెడ్డి మాజీ సర్పంచ్ గందే రాములు, కార్యకర్తలు,బాల్ రాజ్, బాబు, శేఖర్, రాము, మల్లారెడ్డి, బసీర్, భాస్కర్, బి.యాదయ్య, యాదయ్య, కృష్ణ, మహేష్, యు .యాదయ్య, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి...

## మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి







మేడిపల్లి,మేజర్‌న్యూస్ (మార్చ్ 08)ఃమహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పీర్జాదిగూడ నగర 25 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజన్ లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లో పనిచేస్తున్న పారిశుద్ధ మహిళా కార్మికులను శాలువాతో సన్మానించారు. డివిజన్ మహిళల కోసం ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేసారు. అనంతరం హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ నేటి నవ సమాజ నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, రానున్న రోజుల్లో మహిళలు మహారాణులుగా ఎదుగుతూ,మహిళా శక్తి మరింత బలపడనుందని అన్నారు.

# తాండూరు మార్కెట్ కమిటీలో ఘనంగా మహిళ దినోత్సవం వేడుకలు

- మహిళలకు సన్మానం
- హాజరైన చెర్మన్ బాల్ రెడ్డి, సతీమణి నీరజ బాల్ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 08)ః తాండూరు పట్టణంలోని గంజ్ లో గల మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం నాడు ఘనంగా మహిళ దినోత్సవం వేడుకలను జరుపుకున్నారు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో బాల్ రెడ్డి సతీమణి ఐన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెర్మన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ... మహిళల దినోత్సవం జరుపుకోవడం మహిళలకు పండుగ లాంటి దినం అని అన్నారు. ప్రతి చోట ఈ వేడుకలను జరుపుకోవడం అభినందనీయం అని పేర్కొన్నారు అన్నీ రంగాలలో మహిళల పాత్ర కీలకంగా ఉంటుంది అని అన్నారు. కార్యాలయంలో పనిచేస్తున్న మహిళలను బాల్ రెడ్డి తో పాటు ఆయన సతీమణి నీరజ బాల్ రెడ్డి లు సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో యాలల సొసైటీ చెర్మన్ సురేందర్ రెడ్డి, వైస్ చెర్మన్ నర్సి రెడ్డి, పలువురు డైరెక్టర్స్ పాల్గొన్నారు.



## సూధిని జైపాల్‌రెడ్డి సతీమణికి ఎల్.ఎన్.రెడ్డి సత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 08): కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్ల మెంటేరియన్ పురస్కార గ్రహిత దివంగత సూధిని జైపాల్‌రెడ్డి సతీమణి సూధిని లక్ష్మమ్మను శనివారం కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహ్మారెడ్డి ఘనంగా సత్కరించారు. అంత ర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సూధిని లక్ష్మమ్మను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## జాన్‌వెస్లీ పర్యటనను విజయవంతం చేయాలి

★సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామ్‌చందర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 08): ఫార్మా భూ బాధితుల సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రామ్‌చందర్ పిలుపునిచ్చారు. ఈ నెల 11న యాచారం మండలం కుర్మిద్దలో నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని శనివారం కందుకూరు మండలంలోని ముచ్చర్ల, సాయిరెడ్డిగూడ, ఆకులమైలారం, మీర్‌ఖాన్‌పేట్, ఉట్లపల్లి, సార్లరావులపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా రామ్‌చందర్ మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం కందుకూరు, యాచారం మండలాలలోని 10 గ్రామ పంచాయతీలలో ఉన్న ప్రభుత్వ భూములను రైతుల ప్రమేయం లేకుండా బలవంతంగా తీసుకున్నారని, 2013 భూపరిమిత చట్టం ప్రకారం కాకుండా వారికి అనుకూలమైన జీవోలను తీసుకవచ్చి ప్రభుత్వ భూమికి 8 లక్షలు, పట్టా భూమికి 16 లక్షలు ఇచ్చి 95 లక్షలకు ఎకరం అమ్ముకున్నారని ఆరోపించారు. ఎకరం భూమికి 120 గజాల స్థలం ఇస్తామని చెప్పి నేటికి ఇంటి స్థలం చూపించకపోడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫార్మా సిటీని రద్దు చేసి, రైతులకు భూములు ఇస్తామని చెప్పి పూటకోమాట మాట్లాడుతున్నారని అన్నారు. ప్రభుత్వం మెడలు వంచి రైతులకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు పి.అంజయ్య, కందుకూరు మండల నాయకులు బి.శ్రీనివాస్, కుమార్, నర్సింహ, కాలిదాస్, శ్రీరాములు, కృష్ణ, జంగయ్య, గణష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

– నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 08): మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జవాన్లు కమాటీలు, ఆ గ్రామ మహిళ కార్మికులకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ జవాన్లు మహిపాల్, అహ్మద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ్యామార్గం

–సీనియర్ సివిల్ జడ్జీ దశరథరామయ్య –లోక్ అదాలత్‌లో 970 కేసుల పరిష్కారం –రూ.14లక్షల 24వేల 380 జరిమాన




చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 8)ః రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకుంటే ఇరువర్గాలకు మేలు జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జీ దశరథరామయ్య అన్నారు. జాతీయ న్యాయస్థానం అదేశాల మేరకు శనివారం చేవెళ్ల కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో 970 కేసులు పరిష్కరించి 14లక్షల 24వేల 380 జరిమాన విధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకుంటే సమయం, డబ్బు ఆదా ఆవడంతోపాటు ఇరువర్గాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. చిన్నచిన్న కేసులతో కక్షిదారులు కోర్టుల చుట్టు తిరిగి కోర్టు సమయాన్ని, కక్షిదారుల సమయాన్ని వృదా చేసుకోవద్దన్నారు. లోక్ అదాలత్‌ను సద్వినియోగం చసుకుని కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రిటైడ్ జడ్జీ సాంబశివ్, ట్రాఫిక్ సీఐ వెంకటేశం, బార్ అసోషియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి బురాన్ సత్యానందం, ఉపాధ్యక్షులు గౌతంరెడ్డి, న్యాయవాదులు కుమార్, మల్లేష్‌గౌడ్, పాండురంగారెడ్డి, రవీందర్, తలారి ప్రకాష్, సీనియర్ సూపరింటెంటెంట్ మహిపాల్‌గౌడ్, క్రిషవేణి, సిబ్బంది అనిల్‌కుమార్, నర్సింహులు, ఆనంద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## వీదికుక్కల దాడికి లేగదూడ మృతి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 08) : వీదికుక్కల దాడిలో లేగదూడ మృతిచెందిన సంగటన కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. పాపిరెడ్డిగూడ గ్రామనికి చెందిన గుండు శ్రీనివాసులు రోజు మాదిరిగానే పశువుల పాకలో పశువులను కట్టేసి ఇంటికి చేరుకున్నాడు. కాగా శుక్రవారం రాత్రి వీదికుక్కలు పశువుల పాకలో ఉన్న లేగదూడపై దాడి చేయడంతో అది మృతిచెందింది. గత నాలుగు నెలల క్రితం కూడా కుక్కల దాడిలో శ్రీనివాసులు లేగదూడను కోల్పోయాడు. పశువుల పాకలపై స్వైర విహారం చేస్తున్న వీది కుక్కలను అరికట్టేవిదంగా చర్యతీసుకోవాలని రైతు కోరుతున్నాడు.

## ఆడపడుచులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

★ మాజీ శాసనసభ్యులు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కే ఎల్ ఆం




బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 08):సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో రాణిస్తున్న ఆడపడుచులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పురుషులతో దీటుగా అన్ని రంగాలలో మహిళా శక్తి చాటుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమ్మలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పాండు గౌడు, మిర్పేట మాజీ కార్పొరేటర్లు బైగళ్ల బాలమణి, పద్మ భాస్కర్ రెడ్డి,మౌనిక శ్రీశైలం, గజ్జల రామచందర్, సురేందర్ రెడ్డి, మహిళా అమృత నాయుడు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతగా మెలుగుతూ విధులు నిర్వహించాలి

★మీర్పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కీసర నాగరాజు




బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 08):బాధ్యతగా మెలుగుతూ విధులు మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని మీర్పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కీసర నాగరాజు మహిళా పోలీసులకు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా పోలీసులతో పాటు ఔట్సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న ఇతర మహిళా సిబ్బందిని ఆయన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గౌర నాయుడుతో కలిసి ఘనంగా మహిళలను శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధి నిర్వహణలో క్రమశిక్షణతో మెలుగుతూ ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ ఉద్యోగరీత్యా మంచి పేరు సాధించాలని వారికి తెలిపారు. అదేవిధంగా ఉద్యోగరీత్యా వారికి ఎదురయ్యే ఇబ్బందులను సైతం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, సారంగపాణి,ఎం. రాజశేఖర్, సిహెచ్ చంద్రశేఖర్, మీర్పేట పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంపూర్ణ మహిళ సాధీకారిత దిశగా అడుగుల వేస్తున్న మహిళలు



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 08 ): మహిళలు తమ శక్తి సామర్థ్యాలతో అన్ని రంగాలలో పురుషులతో సమానంగా దూసుకుపోతూ.. సంపూర్ణ మహిళ సాధికారిత దిశగా అడుగులు వేస్తున్న సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహిళా దినోత్సవం సందర్భంగా మీర్పేట్ కార్పొరేషన్లో మహిళా అధ్యక్షురాలు జమాల్ పూర్ సునీత ఆధ్వర్యంలో జిల్లెల గూడ క్యాంపు కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేషన్ మహిళా నాయకురాలు మాజీ కార్పొరేటర్లు మేకల విజయ లక్ష్మి,,ధనలక్ష్మి,పద్మమ్మ, విజయలక్ష్మి, లలిత, నిర్మల, మాధవి, లత, గీత, పద్మ, బిందు,ప్రమిద,మణెమ్మ హాజరయ్యారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అనిల్ కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యులు రజాక్, బాలరాజు పాల్గొని మహిళాలకు శాలువలతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసినారు.

## ఫెడరేషన్ ద్వితీయ వార్షికోత్సహానీ విజయవంతం చేయండి

★మీర్పేట్ లో ఫెడరేషన్ అసోసియేషన్ వారిముఖ్య లక్ష్యం ఇంటి పన్ను తగ్గింపు




బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 08): 2023 సం..లోని మీర్పేట్ మున్సిపల్ పరిధిలో వివిధ కాలనీలతో ఏర్పడిన ఫెడరేషన్ ఆఫ్ కాలన్సీ వెల్ఫర్ అసోసియేషన్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా గత రెండు సంవత్సరాల నుండి ఇంటి పన్ను తగ్గింపు, ప్రభుత్వ స్థలాల రక్షణ కాలనీల అభివృద్ధి కొరకు ఫెడరేషన్ పోరాడుతూనే ఉన్నది. రాబోయే రోజుల్లో కూడ రాజకీయాలకు అతీతంగా అన్ని కాలనీల అసోసియేషన్స్ ను కలుపుకొని పోతూ కాలనీల సమగ్రమైన అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతున్నామన్నారు. ఫెడరేషన్ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పెంచిన ఇంటి పన్ను తగ్గింపు ప్రధాన డిమాండ్ తో మార్చి 9 వ తేదీ ( ఆదివారం) ఉదయం 9.30 గంటలకు జిల్లెగూడ గాయత్రీ నగర్ ఎక్స్ రోడ్డులోనున్న వంగ శంకరమ్మ గార్డెన్ లో సమావేశం ఉంటుందన్నారు. వివిధ కాలనీల ప్రజలందరు ఈ సమావేశంలో పెద్ద ఎత్తున పాల్గొనీ విజయవంతం చేయగలరని కాలనీవాసులకు కాలనీమిత్రులకు విజ్ఞప్తి చేశారు. అధ్యక్షులు జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ... ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి నియోజకవర్గ శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, టీ ఎస్ యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి పాల్గొంటారు సమావేశంలో ధూమ్ ధాం కల్చరల్ కార్యక్రమంతోపాటు అన్నదాన విశేష ఉంటుందని పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
9 మార్చి 2025

# యల్‌యన్‌ఆర్ సేవలు పేదలకు వరం లాంటిది...

▶▶ శంకర కంటి ఆసుపత్రి వైద్యులు ఉచిత ఆపరేషన్‌లు చేయడం అభినందనీయం ▶▶ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి ▶▶ రెండు నెలలో 360 మందికి ఉచిత కంటి ఆపరేషన్‌లు ▶▶ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు







పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 08): యల్‌యన్‌ఆర్ యువసేన ... హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి ఆపరేషన్‌లు చేయడం పేదలకు వరంలాంటిదని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో యల్‌యన్‌ఆర్ యువజన సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభం చేశారు. తాండూరు నియోజక వర్గంలో ఉచితంగా కంటి వైద్య శిభిరాలు ఏర్పాటు చేయనున్న తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములును ఆయన అభినందించారు. యల్‌యన్‌ఆర్ యువజన సంఘం అధ్వర్యలో చేపడుతున్న శిభిరాలు పేదలకు వరంలాంటి వన్నారు. కనీసం ఓ చిన్న కంటి ఆఫరేషన్ చేయించాలన్న సుమారు రూ.30 నుండి రూ.50వేలు ఖర్చుతో కుడుకున్న పని అని, ఉచిత వైద్య క్యాంపు ద్వార వందలాది పేదలకు ఉచిత కంటి ఆఫరేషన్‌లు చేయించడంతో పేదలు లోంక నర్సిములు సేవలు ఎన్నడు మరువలేని విషయమన్నారు . శనివారం పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న కంటి వైద్య శిభిరంలో 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 50 మందిని ఆఫరేషన్‌కు గుర్తించి వారిని కంటి ఆఫరేషన్ కోసం హైద్రాబాద్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈనంతరం తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు మాట్లాడుతూ ప్రతి నిరుపేదఅందత్వంతో ఇబ్బందులు పడకుండ ఉండటానికి గ్రామాల్లో యన్‌యన్‌ఆర్ యువసేన అధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సుమారు రెండు నెలల నుండి 360 మందికి ఉచితంగా కంటి ఆఫరేషన్‌లు చేయించడం జరిగిందన్నారు. ఫ్రైవేట్ ఆసుపత్రిలో కంటి ఆఫరేషన్ చేయించుకోవాలంటే సుమారు రూ.50 నుండి 60 వేల వరకు ఖర్చు అవుతుందని హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న కంటి వైద్య శిభిరంలో ఉచితంగా కంటి ఆఫరేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో నియోజక వర్గంలోని అన్ని గ్రామాలల్లో శిభిరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఏలాంటి ఇబ్బందులు రాకుండా చుడాలన్న ఉద్దేశంతో యల్‌యన్‌ఆర్ యువసేన పనిచేస్తుందన్నారు. అందుకు ప్రతి గ్రామంలో యువసేనలో పనిచేయడానికి యువకులు మందుకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో- ఆక్షన్ మాజీ సభ్యుడు నషీరొద్దిన్ , లాల్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, యూత్ ప్రసిడెంట్ మహేష్, సంఘమేశ్వర్, నాగ భూషనం, బంగారు నర్సిములు, రవి , రామకృష్ణ, రాములు, ప్రవీన, రాము , జావద్‌తో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# రిపోర్టర్ ఇంట్లో చోరికి పాల్పడిన నింధితుడు అరెస్ట్,రిమాండ్‌కు తరలింపు....

## పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్ రెడ్డి



చోరికి పాల్పడిన నింధితుడు.

పెద్దేముల్ ,మేజర్ న్యూస్(మార్చి 08):పెద్దేముల్ నమస్తే తెలంగాణ రిపోర్టర్ వెంకట్ రెడ్డి ఇంట్లో చోరికి పాల్పడిన నింధితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం....పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామంలో జీనిగే వెంకట్ రెడ్డి(నమస్తే తెలంగాణ రిపోర్టర్) ఇంట్లో గత నెల 28వ తేదిన అర్ద రాత్రి దొంగతనం జరిగింది. దొంగ ఇంటి పై నుండి ఇంట్లోకి దూకి, తాళం పగలగొట్టి, బీరువా యొక్క తాళం పగలగొట్టి, అందులో నుండి తులం బంగారం, 65000 రూపాయల నగదు, పట్టు చీరలు కలిగిన బ్యాగ్ ను దొంగిలించాడు.వెంకట్ రెడ్డి ఈ నెల 1వ తేదిన తన ఇంట్లో దొంగతనం జరిగిందని ఫిర్యాదు చేయగా విచారణలో భాగంగా శనివారం అదే గ్రామానికి చెందిన గోపాల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా తనే దొంగతానానికి పాల్పడినట్లు నేరం ఒప్పుకొన్నాడు.కొంత నగదును తిరిగి అతని ద్వారా రికవరీ చేసి,అతడిని కోర్టు లో హాజరు పరిచడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# క్రీడాకారులుగా ఎదగాలంటే కృషి పట్టుదల అవసరం

**-అర్జున అవార్డు గ్రహిత, ఓలంపియన్ క్రీడాకారిని జే.జే.శోభలి**

**- విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలి : జే.జే.శోభ**

**- ఘనంగా న్యూ లిటిల్ లిల్లీ హై స్కూల్లో స్పోర్ట్స్ డే**




మేడ్చల్, మేజర్ న్యూస్, మార్చి 8) :విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని అర్జున అవార్డు గ్రహిత, ఓలంపియన్ క్రీడాకారిని జే.జే.శోభ అన్నారు. మేడ్చల్ పట్టణంలోని న్యూ లిటిల్ లిల్లీ హై స్కూల్లో చైర్ పర్సన్ మంజూల ప్రకాశ్ ఆధ్వర్యంలో శనివారం క్రీడా దినోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులుగా ఎదగాలంటే కృషి పట్టుదల అవసరం అన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే తప్పకుండా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. మహిళలు ప్రస్తుతం అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. కాని ఈ రోజుల్లో కూడా కొంతమంది తాము మగవారి కంటే తక్కువగా ఊహించుకుంటున్నారని ఇందులో ఎంతమాత్రం నిజం లేదన్నారు. సాధించాలనే పట్టుదల ఉంటే పురుషులకు దీటుగా విజయాలు సాధించవచ్చున్నారు. ఇటీవలి కాలంలో క్రీడల్లో సైతం తగిన ప్రోత్సహం లభించడంతో ఆకాశమే హద్దుగా ముందుకు సాగుతున్నారని అన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను సాధించుకోవాలని హితువు పలికారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సూక్తికి నిదర్శనంగా ఇచ్చిన ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో న్యూ లిటిల్ లిల్లీ హై స్కూల్ చైర్ పర్సన్ మంజూలప్రకాశ్, జాతీయ ఖోఖో క్రీడాకారుడు వినోద్, డైరెక్టర్లు సాయిదీప్, మౌనిక, ప్రిన్సిపాల్ శాంతి, పీఈటీలు దుర్గాప్రసాద్, లావణ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారతీయ మహిళలు ధైర్యవంతులు

**- మీ సామర్థ్యాలను తెలుసుకుంటే సాధికారత సాధ్యపడుతుంది - సంస్కారవంత యువత తయారు కావాలంటే తల్లిదండ్రులదే బాధ్యత**

**- మహిళా పోలీసులను సన్మానించిన మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ**



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 8) : భారతీయ మహిళలు ఎంతో ధైర్యవంతులని మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ అన్నారు. శనివారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ విద్యతో సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. సంస్కారవంతమైన యువత తయారు కావాలంటే తల్లిదండ్రులే కీలకమని చెప్పారు. మన నైపుణ్యాలను, సామర్థ్యాలను తెలుసుకొని వినియోగించుకుంటే సాధికారత సహకారం అవుతుందన్నారు. విద్య ఇచ్చే విలువ అపారమని గుర్తించాలన్నారు. సమాజం కోసం, దేశం కోసం అనే భావనతో యువత ఆదర్శంగా నిలవాలని కోరారు. రాజ్యాంగం స్త్రీ, పురుషులకు సమాన హక్కులను ఇచ్చిందని ఇది తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు. భారతీయ చట్టాలు సమాన వేతనం, సమాన పని పరిస్థితులు, గృహ హింస నియంత్రణ, పనిచేసే ప్రాంతంలో వేధింపులు నియంత్రణ తదితర చట్టాల గురుంచి వివరించారు. హక్కులతో పాటు ప్రతి వ్యక్తి తన బాధ్యతలను సైతం తెలుసుకోవాలని సూచించారు. వివేకానందుడు కలలుగన్న విధంగా యువతరం ఉజ్వల తారలుగా మారాలని తమ ఆశయాలను సాకారం చేసుకోవాలని సూచించారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో మహిళలు పాల్గొన్నారని వారి విజయగాధలను వివరించారు. వేదకాలం నుంచి భారతీయ మహిళలు విద్యావంతులని పలు ఉదాహరణలతో వివరించారు. మహనీయుల జీవిత చరిత్రలను చదవాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ సబ్ ఇన్స్పెక్టర్లు మన్మధరావు, అశోక్, మహిళా సబ్ ఇన్స్పెక్టర్ అనిత, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ మహదేవి, మహిళా కానిస్టేబుళ్లు హేమలత, ఝాన్సీ, రాజేశ్వరి, మాధవి, కవిత, జ్యోతి, పుష్ప, సంధ్యలు పాల్గొన్నారు.

## బీఎన్ఐ క్యాపిటల్ చాప్టర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

బంజారాహిల్స్,మేజర్ న్యూస్ :బీఎన్ఐ క్యాపిటల్ చాప్టర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్‌లో అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి యాడవల్లి (అర్గలా హెల్త్ సర్వీసెస్) ముఖ్య అతిథిగా హాజరై, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న విషయాన్ని కొనియాడారు. బీఎన్ఐ క్యాపిటల్ చాప్టర్‌లో 120 మంది సభ్యులు ఉండగా, ఇందులో 23 మంది మహిళా వ్యాపారవేత్తలు ఉన్నారు. మిసెస్ ఏషియా పసిఫిక్ యూనివర్స్ 2016 అభిమనిక యాదవ్, ఆంథిల్ వెంచర్స్ అనుపమ్ పాండే తదితరులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. బీఎన్ఐ క్యాపిటల్ అధ్యక్షుడు పంకజ్ సురానా, ఉపాధ్యక్షుడు అనుదీప్ తోమ్మండ్రు, కార్యదర్శి సిరిష అడేపు ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించారు. 79 దేశాల్లో 3.4 లక్షల మంది సభ్యులతో బీఎన్ఐ గ్లోబల్‌గా వ్యాపార నెట్‌వర్కింగ్‌లో ముందంజలో ఉంది.

## బాజా సే ఇండియా 2025 - 15 కంపెనీల నుండి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : బాజా సే ఇండియా 2025 ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ విద్యార్థులకు 15 ప్రముఖ కంపెనీలు ఉద్యోగ అవకాశాలను కల్పించాయి. బాజా సే ఇండియా అనేది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆల్-టెరైన్ వెహికల్ (%ూుఎ%) డిజైన్, నిర్మాణం మరియు రేసింగ్‌లో పాల్గొనే ప్రాముఖ్యత కలిగిన పోటీ. ఈ పోటీ ద్వారా విద్యార్థులు ఆటోమోటివ్ పరిశ్రమలో ప్రాక్టికల్ అనుభవాన్ని పొందుతారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ డిసెంబర్‌లో నిర్వహించిన బాజా ఆప్టిట్యూడ్ టెస్ట్ (%దీూు%) ద్వారా ప్రారంభమైంది. విద్యార్థులు తమ ప్రొఫైల్‌ను పోడ్.ఏఐ (%ూణ.ూ×%) పోర్టల్‌లో అప్‌లోడ్ చేయగా, షార్ట్‌లిస్టింగ్ తర్వాత ఫైనల్ ఇంటర్వ్యూలు జరిగాయి. అరై, రెనాల్ట్ నిస్సాన్, జనరల్ మోటార్స్, మహీంద్రా, హీరో మోటోకార్ప్, %ఎుూ% మోటార్స్, ఒబెన్ ఎలక్ట్రిక్, గ్రావ్టన్ మోటార్స్, మిచెలిన్, ఆనంద్ గ్రూప్, ఎండ్యూరెన్స్ టెక్నాలజీస్ వంటి ప్రముఖ సంస్థలు ఈ ఈవెంట్‌లో పాల్గొన్నాయి.

# దీర్ఘకాలిక పంట రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోండీ

★ పిఎసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా






ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మార్చి 08): వాన కాలంలో దీర్ఘకాలిక, పంట రుణాల రైతులకు అందించేందుకు 3 కోట్లకు పైగా రుణాలను సొసైటీల ద్వారా ఇచ్చేందుకు అందుబాటులో ఉన్నాయని పిఎసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా చెప్పారు. శనివారం ఆమనగల్లు పిఎసిఎస్ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరం ఉన్న రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించేందుకు సొసైటీ పరిధిలోని మూడు కేంద్రాలలో ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. పిఎసిఎస్ పాలకవర్గం గడువును ప్రభుత్వం ఆరు నెలలు పొడిగించడం హర్షదాయకమన్నారు. ఈ సందర్భంగా పదవీకాలం పొడిగించినందుకు ఆమనగల్లు పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, పాలకవర్గం సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు, ఉన్నత అధికారులకు, ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రైతులు దీర్ఘకాలిక, పంట రుణాలు తీసుకొని వ్యవసాయ పనిముట్లను కొనుగోలు చేసుకోవాలని ఆయన సూచించారు. పంట రుణాలతో పాటు దీర్ఘకాలిక రుణాలు రైతులకు అవసరమయ్యే జెసిబి, ట్రాక్టర్, వరి కోత మిషన్, వ్యవసాయ పనిముట్ల కోసం రుణాలు అందివ్వడం జరుగుతుందని రైతులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పిఎసిఎస్ పరిధిలో ఆమనగల్లు, కడ్తాల్, ముద్విన్ గ్రామాల్లో ఎరువులు విత్తనాల కొరత తీర్చేందుకు మూడు సెంటర్లను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు విత్తనాలు అందివ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతన్నలు మధ్య దళారులను, వ్యాపారులను నమ్మి మోసపోవద్దని నేరుగా నాణ్యమైన విత్తనాలు ఎరువులను సొసైటీల ద్వారా కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ డైరెక్టర్లను సన్మానించి అభినందించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ ధోనాదుల సత్యం, సభ్యులు జోగు వీరయ్య, బి. వెంకటయ్య, చేగూరి వెంకటేష్, దోల్యా నాయక్, దావ శ్రీపాల్, ఎనుముల జంగమ్మ, గడిగే చెన్నమ్మ, శ్రీపాతి అరుణ, సేవ్య నాయక్, సీఈఓ దేవేందర్, పిఎసిఎస్ సిబ్బంది అల్లాజీ, పద్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్‌లో ఘనంగా మహిళాదినోత్సవ వేడుకలు

★కార్యక్రమానికి హాజరై మహిళా అధికారులు, నాయకురాండ్లను సత్కరించిన మాజీ సర్పంచ్, మాజీ జడ్‌పిటిసి, నాయకులు





కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 08): కడ్తాల్ గ్రామపంచాయతి కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, నాయకులు పాల్గొని మండల ప్రత్యేక అధికారిణి, ఎంపిడిఓ సుజాతనాయక్, మార్కెట్‌కమిటి చైర్మన్ యాట గీత, మహిళా ఉద్యోగులు, నాయకురాండ్లను శాలువాలతో సత్కరించి, కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి అల్లాజీ, నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, గ్రామపంచాయతి ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో 126 కేసుల పరిష్కారం




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మార్చి 08): జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా శనివారం ఆమనగల్లు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ లో 126 కేసులు పరిష్కారమైనట్లు న్యాయమూర్తి స్వరూప కాటం చెప్పారు. అందులో 51 కేసులు రాజీ కాగా 75 కేసులలో నిందితులు తప్పు ఒప్పుకోవడంతో వారి వద్ద నుండి రెండు లక్షల 84 వేల 500 రూపాయలు జరిమానా వసూలు చేసినట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు జగన్, ఆంజనేయులు, శేఖర్, కృష్ణ, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తోట్ల ఎల్లమ్మ విగ్రహప్రతిష్టా ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపి గడ్డం రంజిత్ రెడ్డి



వికారాబాద్,మేజర్‌న్యూస్(మార్చి 08):వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నెపల్లిలో నిర్వహిస్తున్న తోట్ల ఎల్లమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా శనివారం చేవెళ్ల మాజీ ఎంపి గడ్డం రంజిత్ రెడ్డి హాజరై ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ ప్రెసిడెంట్ ,ఆలయ పునః నిర్మాణ కర్త రత్నారెడ్డి ఆహ్వానం మేరకు తోట్ల ఎల్లమ్మ తల్లి సహిత పరుశరామ నాగప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు,నాయకులు పీలారం మైపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,సుధాకర్‌రెడ్డి,చిగుళ్లపల్లి రమేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.




గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 08): మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న జనసేన నాయకులు మనీష్ గౌడ్

## చౌదరి గూడెం మండల కేంద్రములో ఘనంగా మైహిళ దినోత్సవ వేడుకలు జరిపారు



జిల్లేడు- చౌదరి గూడ. మేజర్ న్యూస్ ( మార్చి 8): మండల కేంద్రము లో శనివారం నాడు మహిళా దినోత్సవ వేడు కలు జరిపారు. స్థానిక ఏ ఎన్ ఎం లను బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సయీద్ హఫీజ్ ఆధ్వర్య ములో శాలు వాలతో సన్మానించారు. అనం తరము హఫీజ్ మాట్లాడుతూ మహిళా లు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు. సృష్టికి మూలం స్త్రీ మహిళా శక్తి అన్నింటి కి ఆమె నే ఆదిశక్తి మనమందరము అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వ లు ఆర్థికంగా సామాజికంగా మహిళా ల ను అన్ని రంగాల్లో సముచిత స్థా నాలను కల్పిస్తుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచుల సంగ ఆద్యాక్షు లు ఎం. బాబూరావు. హబ్ దుల్ జబ్బార్. అన్వర్. మేస్త్రి అంజయా. పకిరాయ్యా. అంజి. గొల్ల శ్రీను. ఏలికట్టే రావి. రాములు. రమే శ్. ప్రభాస్. వెంకటేష్. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహిళలే సృష్టికి మూలం....

★మన దేశంలో మహిళలకు ఓ ప్రత్యేక స్థానం

★ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు జొన్నల వినోద్ కుమార్




తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 08) : మహిళలే ఈ సృష్టికి మూలమని భారత దేశంలో మహిళలకు ఓ ప్రత్యేక స్థానం కల్పిస్తూ మహిళలను గౌరవిస్తున్న ఏకైక దేశం భారతదేశం అని వారి కోసమని మార్చి 8 ప్రపంచ మహిళా దినోత్సవం గా గుర్తించిందని ప్రధానోపాధ్యాయులు జొన్నల వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం తాండూరు మండల పరిధిలోని కొత్లాపూర్ ఎంపిపిఎస్ పాఠశాలలో ఘనంగా మహిళ దినోత్సవం నిర్వహించి తోటి సాహో ఉపాధ్యాయురాలకు శారద, శ్వేత, వజ్రమాల, అంగన్వాడీ టీచర్ కృష్ణ వేణి,మిడ్డి మిల్స్ సూపర్వైజర్ మంజుల , స్కావెంజర్ మొగులమ్మ ల కు శాలువల మెమంటో తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహిళ మూర్తులకు ఉండే ఓపిక,సహనం తో పాటు పనిలో శ్రద్ధ ఒక మహిళ శక్తికే ఉంటుందని గుర్తు చేశారు, సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యారిని, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీ పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పామేన భీమ్ భారత్



షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 08 ) :తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ మరియు వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి, శంకరపల్లి మండలం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ నసీరొద్దిన్, రవీందర్ రెడ్డి, ఇంద్ర రెడ్డి , శరత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి , తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 49 కేసులకు పరిష్కారం

బొంరాస్‌పేట్, మార్చి 8 (మేజర్ న్యూస్): కొడంగల్ మున్సిఫ్ కోర్టులో శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 49 కేసులు పరిష్కారమైనట్లు ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపారు. బొంరాస్‌పేట్ పీఎస్ పరిధిలో నమోదైన 15 కేసులతో పాటు 34 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కారమైనట్లు ఎస్సై తెలిపారు.